




www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



నరేంద్ర మోదీ అహంకారానికి దెబ్బ
'బడిబాట'కు సరికొత్త ప్రచారం
యూరప్ ఉమ్మడి శత్రువు పుతిన్!
దక్షిణాఫ్రికాలో జాతీయ ఐక్య ప్రభుత్వం
లోపలి పేజీల్లో...



సంపుటి 26, సంచిక: 349 | శనివారం | 08-06-2024 | హైదరాబాద్ | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | ఖమ్మం : 8+8 | కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00


## స్టాక్ మార్కెట్ స్కామ్‌పై సెబీ దర్యాప్తు జరగాలి

సిపిఐ జాతీయ కార్యవర్గం డిమాండ్



**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ఏకపక్షంగా సాగిన ఎగ్జిట్ పోల్స్‌తోపాటు 18 వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలకు ఒకరోజు ముందుగా స్టాక్ మార్కెట్లు ఉవ్వెత్తున పైకిలేచి భారీ లాభాలు ఆర్జించడం ప్రశ్నార్థకంగా మారాయని భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) జాతీయ కార్యవర్గం తీవ్ర సందేహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై సెబీ దర్యాప్తు జరపాలనీ, ఈ దర్యాప్తు నివేదికను దేశ అత్యున్నత చట్టసభ పార్లమెంటుకు సమర్పించాలని సిపిఐ డిమాండ్ చేసింది. సిపిఐ జాతీయ కార్యవర్గ సమావేశం జూన్ 6,7 తేదీలలో న్యూఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయం అజయ్ భవన్‌లో అజీజ్ పాషా అధ్యక్షతన జరిగింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సమీక్షతో పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా ఈ సమావేశంలో చర్చ ప్రారంభించారు. జాతీయ కార్యవర్గంలో చర్చల అనంతరం శుక్రవారంనాడు పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. "18వ లోక్‌సభ ఎన్నికలు పూర్తికావడంతో కార్పొరేట్ శక్తులు వెన్నుదన్నుగా నిలిచిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలోని బిజెపి మతోన్మాద ఫాసిస్టు ఏక పార్టీ నియంతృత్వ పరిపాలనకు తెరపడింది. రాజ్యాంగాన్ని, లౌకిక ప్రజాస్వామ్య సామాజిక వ్యవస్థను రక్షించేందుకు దేశ ప్రజలు ఎన్నికల్లో తీర్పు చెప్పారు. అదేవిధంగా విద్వేష రాజకీయాలకు, వివక్షకు, పెరుగుతున్న నిరుద్యోగానికీ, సమాఖ్య వ్యవస్థపైన, మైనారిటీలు, ప్రజాస్వామ్య,మానవహక్కులవర్గాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, అన్యాయ్యంగా

తరువాయి 2లో

## పార్లమెంటులో విగ్రహాల తరలింపు నిరంకుశ నిర్ణయం : డి.రాజా



**న్యూఢిల్లీ :** పార్లమెంటు ఆవరణలో మహాత్మాగాంధీ, బి.ఆర్.అంబేడ్కర్, ఛత్రపతి శివాజీ విగ్రహాలను వాటి స్థానం నుండి తొలగించడమంటే స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, సమానత్వం వం టి ఆశయాలకు ధిక్కరించడమే అవుతుందని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా విమర్శించారు. విగ్రహాలను తరలించడం నిరంకుశ, ఏకపక్ష నిర్ణయమని తీవ్రంగా ఖండించారు. మన దేశం కోసం ఘనమైన పనులు చేసిన వ్యక్తుల గౌరవార్థం పార్లమెంటులో విగ్రహాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతాలో శుక్రవారం పోస్ట్ చేశారు.

## తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మిస్తాం



కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోసే కార్యక్రమం చేపడతాం

కాళేశ్వరం లోపాలను గత ప్రభుత్వం దాచిపెట్టింది

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి/మహాదేవపూర్/పెద్దపల్లి

గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను దాచిపెట్టిందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. రాబోయో రోజుల్లో కన్నెపల్లి పంప్‌హౌజ్ నుండి నీటిని ఎత్తిపోసే కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు. రాష్ట్ర రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపడుతుందని అన్నారు. శుక్రవారం కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా నిర్మించిన సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలను సందర్శించి పరిశీలించారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరిన మంత్రి ముందుగా సుందిళ్ల బ్యారేజీకి చేరుకొని అరగంట పాటు పరిశీలించారు. అనంతరం అధికారులతో బ్యారేజీలో జరిగిన లోపాలను అడిగి తెలుసుకున్నారు. బ్యారేజీలో నవయుగ కంపెనీ చేపడుతున్న మరమ్మతు పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సుందిళ్ల బ్యారేజీ వద్ద పనులు నిర్వహిస్తున్న నవయుగ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి పనుల్లో మరింత వేగం పెంచాలని ఆదేశించారు. అనంతరం అక్కడి నుండి అన్నారం బ్యారేజీకి చేరుకున్నారు. బ్యారేజీలో ఏర్పడిన డ్యామేజీలను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం అక్కడి నుండి బయలు దేరిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మధ్యాహ్నం రెండు గంటలకు మేడిగడ్డ ప్రాంతానికి చేరుకుని అధికారులు, కంపెనీ ప్రతినిధులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. అనంతరం మేడిగడ్డ బ్యారేజీలో జరుగుతున్న మరమ్మతు పనులను అధికారులు, కంపనీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఆదేశాల మేరకు పనులు నిర్వహించాలని వర్షాకాలం లోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలను దాచి పెట్టిందని అన్నారు. 94 వేల కోట్లు అప్పు తెచ్చి ప్రాజెక్టు పనులను నిర్వహించిందని అదే ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు డ్యామేజ్ అయ్యి నిరుపయోగంగా మారిందని అన్నారు. తెచ్చిన అప్పుపై మనమంతా వడ్డీ కట్టాల్సి వస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధతో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నిపుణులతో ప్రాజెక్టులో జరిగిన లోపాలను గుర్తించే ప్రయత్నం చేసామని ఇందులో భాగంగానే వారి సూచనల మేరకు మరమ్మతులు పనులు చేపట్టామని అన్నారు. గతంలో బ్యారేజీలోకి వచ్చిన నీటిని ఎప్పటికప్పుడు విడుదల చేస్తే ఇంతటి అనర్థం జరిగేది కాదని అన్నారు. బ్యారేజీల మరమ్మతులకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకుంటుందని రాబోయో వర్షాకాలానికి ముందు మరమ్మత్తు పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తుందని అన్నారు. నిపుణుల కమిటీ సూచనల మేరకు పనులు నిర్వహణ జరగాలని అధికారులను ఆదేశించారు. బ్యారేజీ మరమ్మతు రక్షణ చర్యల పై సెంట్రల్ సాయిల్ మెటీరియల్ బృందం పరీక్షలు నిర్వహిస్తోందని అన్నారు. మరమ్మతు పనులపై న్యాయ విచారణ కమిటీ చైర్మన్ జస్టిస్ పిసి ఘోష్ నేటి నుండి కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల పనులను మూడు రోజుల పాటు పరిశీలిస్తారని అనంతరం ఆయన సూచనల మేరకు ముందుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎంఎల్‌ఏ మక్కాన్, ఎంఎల్‌సి

తరువాయి 2లో

## నేటినుంచి టీచర్ల బదిలీలు

మూడేళ్లలోపు పదవీవిరమణ చేయాల్సిన ఉపాధ్యాయులకు మినహాయింపు

రంగారెడ్డి జిల్లా తప్ప అన్ని జిల్లాల్లోనూ బదిలీల ప్రక్రియ



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో పని చేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. మూడేళ్లలోపు పదవీవిరమణ చేయాల్సిన టీచర్లను తప్పని సరిగా బదిలీ నుంచి మినహాయింపు కల్పించారు. మల్టీ జోన్ 1లో శనివారం నుంచి ఈ నెల 22 వరకు, మల్టీ జోన్ 2లో ఈనెల 30 వరకు బదిలీలు, పదోన్నతుల పక్రియ కొనసాగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 19వేల మందికి పదోన్నతులు లభించనుండగా, 50 వేల మందిని బదిలీ చేయనున్నారు. కోర్ట్ విచారణ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా మినహా రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల పక్రియనుచేపట్టనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ కమిషనర్ ఎ దేవసేన షెడ్యూల్‌ను విడుదల చేసింది. బదిలీల పక్రియను మల్టీజోన్ 1 పరిధిలో 15 రోజులు, మల్టీ జోన్ 2 పరిదిలో 23 రోజుల్లో ముగించనున్నారు. మల్టీ జోన్ 1 పరిధిలో బదిలీలు, పదోన్నతుల పక్రియను ఈనెల 8 నుంచి 9వ తేదీ వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరణ, సీనియారిటీ జాబితాను విడుదల చేస్తారు. ఆ తర్వాత

తరువాయి 2లో

## తీన్మార్ మల్లన్నకే పట్టభద్రులు పట్టం!

శుక్రవారం రాత్రివరకూ కొనసాగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ



ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి

నల్లగొండ–ఖమ్మం–వరంగల్ శాసన మండలి ఉప ఎన్నికలలో తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు పట్టంకట్టారు. గెలుపు కోటాకు మల్లన్న దగ్గరయ్యారు. దీంతో ఆయన గెలుపు ఖాయంగా కనిపిస్తుంది. గత మూడు రోజులుగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉత్కంఠగా కొనసాగింది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఎవరికి గెలుపు మెజార్టీ రాకపోవడంతో రెండవ విడత ఓట్ల లెక్కింపు ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభించారు. ఈ ప్రక్రియలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మలన్న ప్రత్యర్థుల కంటే అధిక మెజార్టీతో గెలుపు దిశగా ముందంజలోనే ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ నెల 5వ తేదీ బుధవారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం అర్ధరాత్రి వరకు కూడా కొనసాగింది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో 3,36,013 ఓట్లు పోలవ్వగా 3,10,189 ఓట్లు చెల్లుబాటు కావడం జరిగింది. ఇందులో

తరువాయి 2లో

## ఇంటర్ బోర్డు ముట్టడి




ఫీజులు నియంత్రించాలని, అనుమతి లేని కళాశాలల జాబితాను బహిర్గతం చేయాలని ఎఐఎస్‌ఎఫ్ డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని, ఇంటర్ బోర్డు అనుమతి లేని కళాశాలల జాబితాను బహిర్గతం చేయాలని, ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేసి, మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇంటర్‌బోర్డ్‌ను శుక్రవారం ముట్టడించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మ ణ్ బోర్డ్ తదితరులు కార్యాలయం ఎదుట కొద్దిసేపు బైఠాయించారు. కొద్ది సేపు స్వల్ప ఉద్రికత్త నెలకొన్నది. బోర్డ్

తరువాయి 2లో

## రేపు ప్రధానిగా మోదీ ప్రమాణం

ఎన్‌డిఎ లోక్‌సభా పక్షనేతగా ఎన్నిక

ప్రభుత్వ ఏర్పాటుకు రాష్ట్రపతి ఆహ్వానం



**న్యూఢిల్లీ :** ప్రభుత్వ ఏర్పాటుకు తమను రాష్ట్రపతి ఆహ్వానించినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. శుక్రవారం ఎన్‌డిఎ పక్ష నేతగా ఎన్నికైన అనంతరం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిశారు. ఈ సందర్భంగా తనకు ఆహ్వాన లేఖను అందజేసినట్లు మోదీ తెలిపారు. సమావేశం అనంతరం రాష్ట్రపతి భవన్ బయట మోదీ మీడియాతో మాట్లాడారు. 'ఆజాదీ కా అమృత్ ఉత్సవాల తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు ఇవి. దేశానికి మరింత సేవ చేయాలని ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు. దేశ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తాం. ప్రజల ఆకాంక్షల మేరకు మరింత ఉత్సాహంగా పని చేస్తాం. శుక్రవారం ఉదయమే ఎన్‌డిఎ నేతలంతా కలిసి చర్చించాం. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించాలని రాష్ట్రపతి నన్ను ఆహ్వానించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం గురించి ఆమె ఆరా తీశారు. జూన్ 9 సాయంత్రం ప్రమాణం చేస్తానని తెలిపాను. దీనికి సంబంధించిన ప్రక్రియ కోసం రాష్ట్రపతి భవన్ ఏర్పాట్లు చేసుకుంటుంది. మంత్రివర్గ సభ్యుల పేర్లను త్వరలోనే రాష్ట్రపతికి పంపిస్తాం. ఆ తర్వాత ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుంది' అని అన్నారు. మరోవైపు ఎన్‌డిఎ కూటమి నేతలు రాష్ట్రపతిని కలిశారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జెడియు నేత, బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమారు, శివసేన అధ్యక్షుడు ఏక్‌నాథ్ శిందే సమావేశమయ్యారు. వీరంతా ఎన్‌డిఎకు మద్దతిస్తున్న ఎంపిల జాబితాను, తమ పార్టీల మద్దతు లేఖలను సమర్పించారు. ఇదిలా ఉండగా, భారత ప్రధానిగా వరుసగా మూడోసారి జూన్ 9వ తేదీ సాయంత్రం 6 గంటలకు నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఢిల్లీలోని పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్‌లో శుక్రవారం జరిగిన ఎన్‌డిఎ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో బిజెపి సీనియర్ నేత ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఈ సమావేశానికి ఎన్‌డిఎ భాగస్వామ్య పక్ష నాయకులైన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, బీహార్ సిఎం నీతీశ్ కుమార్, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, ఎల్‌జెపి నాయకుడు చిరాగ్ పాసవాన్, హిందూస్థానీ అవామీ మోర్చా అధ్యక్షుడు జితన్ రామ్ మాంఝీ, అనుప్రియ పటేల్‌తోపాటు ఎన్‌డిఎ ఎంపిలు, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోనే ప్రధాని మోదీని ఎన్‌డిఎ లోక్‌సభా పక్షనేతగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించారు. రాజ్‌నాథ్ ప్రతిపాదనను బిజెపి నేతలు అమిత్ షా, నితిన్ గడ్కరీ, జెడిఎస్ అగ్రనేత కుమారస్వామి బలపరిచారు. ఈ క్రమంలో ఎన్‌డిఎ పక్ష నేతగా మోదీని ఎన్నుకున్నారు. అలాగే మోదీ నాయకత్వాన్ని సమర్థిస్తూ ఏకగ్రీవ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్ ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని ఎన్‌డిఎ కూటమిలోని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. మోదీ నాయకత్వానికి లాంఛనంగా ఆమోదముద్ర వేశాయి. 1962 తర్వాత వరుసగా మూడోసారి ఎవరూ దేశానికి ప్రధాని కాలేదని బిజెపి నేత రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. మోదీ దూరదృష్టిని దేశ ప్రజలు ప్రత్యక్షంగా చూశారని పేర్కొన్నారు. పదేళ్లపాటు ఎన్‌డిఎ

తరువాయి 8లో

## ఢిల్లీ వెళ్లిన సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. శనివారం దిల్లీలో జరగనున్న సిడబ్ల్యూసి సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. అంతేకాకుండా ఇండియా కూటమి పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్‌గా రాహుల్ గాంధీని ఎన్నుకోవడంతో పాటు, ఆయనను కలిసి అభినందించేందుకు సిఎం రేవంత్ రెడ్డి ముందు రోజే ఢిల్లీ వెళ్లారు. శుక్రవారం రాత్రి లేదా శనివారం ఉదయం కాంగ్రెస్ అగ్రనాయకులతో ఆయన సమావేశమయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు మంత్రివర్గ విస్తరణ జరగలేదు. ఈ అంశంపై కూడా అధిష్ఠానం

తరువాయి 2లో

## బియ్యం ఎగుమతులపై కేంద్రం నిషేధం ఎత్తివేయాలి

ఎగుమతుల ప్రోత్సాహానికి అనువైన విధానాలు రూపొందించాలి

'ప్రపంచ వరి శిఖరాగ్ర సదస్సు'లో మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్




బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తి వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు కోరారు. ఎగుమతులను ప్రోత్సహించేందుకు మరింత సరళీకృత విధానాలను అమలు చేయడం ద్వారా రైతులకు సరైన ధర లభించే విధంగా చర్యలు తీసుకోవాలనివారు ప్రపంచ వరి శిఖరాగ్ర సదస్సు వేదికగా వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, అమెరికాకు చెందిన అంతర్జాతీయ కమాడిటీస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న రెండు రోజుల 'ప్రపంచ వరి శిఖరాగ్ర సదస్సు'ను మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. వ్యవసాయ రంగానికి, రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తోందని మంత్రులు చెప్పారు. ఈ సదస్సుకు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు,

తరువాయి 2లో

## రష్యా నదిలో పడి నలుగురు భారతీయ విద్యార్థులు మృతి



**మాస్కో :** రష్యాలో వైద్య విద్య అభ్యసిస్తున్న నలుగురు మహారాష్ట్ర విద్యార్థులు నదిలో మునిగి మరణించారు. సెయింట్ పీటర్స్‌బర్గ్ సమీపంలో ఉన్న ఓల్ఖోవ్ నదిలో ఈతకువెళ్ళిన వైద్య విద్యార్థులు దుర్మరణం చెందారని రష్యా అధికార వర్గాలు శుక్రవారం ప్రకటించాయి. ఇది అత్యంత దురదృష్టకరమైన ఘటన అని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ విచారం వ్యక్తం చేసింది. మహారాష్ట్రకు చెందిన విద్యార్థులు హర్షాల్ అనంత్రావో దేశల్, జిషన్ అష్ఫక్ పింజారీ, జియా ఫిరోజ్ పింజారీ, మాలిక్ గులాం గౌస్ మహ్మద్ యాకుబ్ నలుగురూ ఈ ఘటనలో మరణించారు. వీరంతా వెలికీ నోవ్‌గారోడ్ సిటీలోని నోవ్‌గారోడ్ స్టేట్ యూనివర్సిటీలో వైద్యవిద్య అభ్యసిస్తున్నారు. ఐతే వీరితోపాటు ఈ ఘటనలో చిక్కుకున్న మరో విద్యార్థి నిషా భూపేశ్ సోనావనేను రక్షించి బయటకు తీసుకువచ్చారు. రక్షించి బయటకు తీసుకువచ్చిన విద్యార్థికి ప్రస్తుతం వైద్య సహాయం అందిస్తున్నారు. స్థానిక ఎమర్జెన్సీ సర్వీసెస్ రంగంలోకి దిగి ఇప్పటివరకూ ఇద్దరు విద్యార్థుల మృతదేహాలను మాత్రమే వోల్ఖోవ్ నది నుండి

తరువాయి 8లో

## ఆధునీకరణ, సోషలిస్టు మార్కెట్ ఎకానమీపైనే దృష్టి



**బీజింగ్ :** అత్యున్నతస్థాయి నాణ్యతా ప్రమాణాలు గల సోషలిస్టు మార్కెట్ ఎకానమీ నిర్మాణం, చైనా ఆధునీకరణపైనే దృష్టి సారించాలని బీజింగ్‌లో జరిగిన చైనా సిపిపిసిసి సమావేశం సూచనలు చేసింది. చైనా ప్రజా రాజకీయ సంప్రదింపుల సదస్సు (సిపిపిసిసి) 14వ జాతీయ కమిటీకి చెందిన అత్యున్నత స్థాయీ సలహామండలిగా పిలిచే స్థాయీసంఘం రెండున్నర రోజులపాటు నిర్వహించిన ఏడవ సమావేశం గురువారం ముగిసింది. ఈ సమావేశం ఆర్థిక అభివృద్ధికి సంబంధించి అనేక సూచనలు, సలహాలు ఇచ్చింది. మార్కెట్ ఆధారిత సంస్కరణలను ప్రోత్సహించాలని, సంబంధిత చట్టాలు ప్రోత్సహించి బాహాటత్వంతో అనుమతించాలని, ఆర్థిక, పన్నుల వ్యవస్థల్లో సంస్కరణలు తీసుకురావాలని, నవీన సాంకేతిక విధానాలను అమలులోకి తెచ్చి కొత్త కొత్త ప్రాంతాలకు సోషలిస్టు మార్కెట్‌ను విస్తరించడానికి అన్వేషణలు చేయాలనీ, ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించాలని సిపిపిసిసి సూచనలు చేసింది. తదుపరి అత్యున్నతస్థాయీ నాణ్యతా ప్రమాణాలుగల ఆర్థిక వ్యవస్థ ప్రోత్సాహానికి ఒక స్పష్టమైన బృహత్తర ప్రణాళికను రూపొందించాలనీ, మరిత ఎక్కువ దృష్టి కేంద్రీకరించి పరిష్కరించాల్సిన సమస్యలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందనీ సిపిపిసిసి సూచనలు చేసింది. ఇటీవల ఆర్థిక వ్యవస్థలో గణాంకాలలో, విధానపరమైన ఉమ్మడి కృషి బాగా మెరుగుపడటంతో వృద్ధి లక్ష్యాలు, వెలుపలి నుండి ఎదురయ్యే సంక్లిష్టతలకు వ్యతిరేకంగా మెరుగైన అత్యున్నతస్థాయీ ప్రమాణాలుండే అభివృద్ధిపైనే చైనా దృష్టి సారించాలని నిపుణులు పేర్కొన్నారు. చైనా కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటీ పొలిటికల్ బ్యూరో స్థాయీసంఘ సభ్యుడు, సిపిపిసిసి నేషనల్ కమిటీ ఛైర్మన్ వాంగ్ హునింగ్ సలహామండలి ముగింపు సమావేశంలో గురువారం కీలకోపన్యాసం చేస్తూ, చైనా ఆధునీకరణకు, అత్యున్నతస్థాయీ నాణ్యతా ప్రమాణాలు గల సోషలిస్టు మార్కెట్ ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సలహామండలి తన పూర్తి శక్తిసామర్థ్యాలతో ఆలోచనలను సమకూరుస్తుందని అన్నారు. అంతకుముందురోజు బుధవారంనాడు ఈ స్థాయీ సంఘంలోని 14 మంది సభ్యులూ సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ నిర్మాణంపై చర్చలు జరిపి పలు సూచనలు చేశారు.

## బైడెన్ శాంతి ప్రణాళిక వట్టి కబుర్లే : హమాస్

**గాజా :** గాజాలో యుద్ధ నియంత్రణకు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళిక వట్టి కబుర్లే తప్ప ఆచరణ లేదనీ, ఈ ప్రణాళిక లిఖితపూర్వకంగా లేదనీ హమాస్ నాయకులు విమర్శించారు. అవన్నీ వట్టి కబురుగానే కనిపిస్తున్నాయనని, ఆయన చేతలకు, మాటలకు పొంతన లేదని విమర్శించారు. మరోవైపు ఇజ్రాయిల్ ప్రధానమంత్రి నేతన్యాహూ జూలై 24న అమెరికా ఉభయసభలనూ ఉద్దేశించి ప్రసంగించేందుకు షెడ్యూలు ఖరారైంది. ఇంకోవైపు రఫాలో దాడులు కొనసాగుతున్నాయి. ప్రజలకు నిత్యావసరాలు లేవు.గ్యాస్ కొరతతో కట్టెపుల్లలు వాడుతున్నారు. స్కూళ్ళు, ఇళ్ళు, గుడారాలు,వీధులు ఎక్కడా కూడాతమకుభద్రతల లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కాగా గాజాలో ఇజ్రాయిల్ యుద్ధానికి జూన్ 7వ తేదీతో ఎనిమిది నెలలు పూర్తి అయ్యాయి. గత ఏడాది అక్టోబరు 7 తర్వాత 23 రోజులకు గాజాలో యుద్ధం మొదలైంది. ఇప్పటి వరకూ గాజాలో 36,732 మంది పాలస్తినా ప్రజలు మరణించారు.

## వరదల్లో 22 మంది మృతి

దక్షిణాఫ్రికా తూర్పుతీరంలో భారీ వర్షాలు వరదల కారణంగా రెండు రాష్ట్రాలలో 22 మంది మరణించారు. ఈస్ట్రన్ కేప్‌లో 11 మంది మరణించారు. మరో 2 వేలమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పోర్ట్ దర్బన్ ప్రాంతంలో మరో 11 మంది మరణించారు. ప్రజల నుండి దుస్తులు, విరాళాలు సేకరిస్తున్నారు. సహాయ కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.

# యూరప్ ఉమ్మడి శత్రువు పుతిన్!

### ఫ్రాన్స్ జాతీయ అసెంబ్లీలో జెలెన్‌స్కీ

**పారిస్ :** రష్యా అధ్యక్షుడు వ్లదిమీర్ పుతిన్ హిట్లర్ లాంటి వాడనీ, యూరప్‌కు ఉమ్మడిశత్రువు అని ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. ఆయన ఫ్రాన్స్ జాతీయ అసెంబ్లీలో ప్రసంగిస్తూ, వ్లదిమీర్ పుతిన్ అన్ని హద్దులూ దాటేశారని, ఇంకా ఇంకా దాటుతూనే ఉన్నారని విమర్శించారు. రెండవ ప్రపంచయుద్ధం సందర్భంగా ఫ్రాన్స్‌దేశం నార్మండీలో లక్షన్నరమంది సైన్యాన్ని దించి భారీ యుద్ధం చేసి గెలిచి జూన్ 6వ తేదీ నాటికి 80 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సంస్మరణ కార్యక్రమాలు గురువారం నుండి జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తోపాటు జెలెన్‌స్కీ కూడా పాల్గొన్నారు. మరణించిన సైనికులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జో బైడెన్ 'ప్రజాస్వామ్యం' అనే అంశంపై నార్మండీలో ప్రసంగించారు. తర్వాత ఫ్రాన్స్ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రసంగించారు. రెండో ప్రపంచం యుద్ధం డి–డే లో యూరప్ మిత్రదేశాలు విజయం సాధించాక 80 ఏళ్ళకు మళ్ళీ అదే పరిస్థితి వచ్చిందని యూరప్ మళ్ళీ ఎటూ పాలుపోని చౌరాస్తాలో నిలబడి పోయిందనీ జెలెన్‌స్కీ విమర్శించారు. ఉక్రేన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో తమ దేశం విజయం సాధించేందుకు, న్యాయబద్ధమైన శాంతి సాధనకు యూరప్ దేశాలు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ యుద్ధంలో తాము విజయం సాధిస్తామన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈనెలాఖరులో సింగపూర్‌లో జరిగే శిఖరాగ్ర సదస్సు ఉక్రేన్‌పై జరుగుతున్న యుద్ధానికి ఒక న్యాయబద్ధమైన ముగింపు ఇస్తుందన్న విశ్వాసం ఆయన వ్యక్తం చేశారు. ఇప్పటికే మీరు మాకెంతో చేశారని, అందుకుగాను అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

**ఉక్రేన్‌కు ఫ్రాన్స్ యుద్ధ విమానాలు**

ఉక్రేన్‌కు తమ దేశం మిరేజ్–2000 యుద్ధ విమానాలను సరఫరా చేస్తుందని ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ప్రకటించారు. అదేవిధంగా వారి సైనికులకు శిక్షణ కూడా ఇస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా మరింత సహాయం అందించాలని కోరారు. ఉక్రేన్‌కు చెందిన 4,500 మంది సైనికులకు శిక్షణ ఇస్తామని కూడా మేక్రాన్ భరోసా ఇచ్చారు. రష్యా అధ్యక్షుడు వ్లదిమీర్ పుతిన్ ఈ పరిణామాల నేపథ్యంలోనే అంతర్జాతీయ మీడియా సమావేశంలో యూరప్‌కు ఇప్పటికే ఒక



హెచ్చరిక చేస్తూ ఉక్రేన్‌కు ఆధునిక ఆయుధాలు సరఫరా చేయడం అత్యంత ప్రమాదకరమైన విషయమన్నారు. ఉక్రేన్‌కు ఆధునిక ఆయుధాలు సరఫరా చేయడం అంటే రష్యాతో యూరప్ దేశాలు ప్రత్యక్ష యుద్ధానికి తలపడినట్టే అవుతుందని కూడా ఆయన హెచ్చరిక చేశారు. వినాశకర ఆయుధాలను తాము మొదట ప్రయోగించబోమనీ, ఒకవేళ తమ దేశ సార్వభౌమాధికారానికి ముప్పు వాటిల్లితే మాత్రం అణ్వాయుధాలు ప్రయోగిస్తామని కూడా పుతిన్ హెచ్చరిక చేశారు.

## క్యూబాకు రష్యా యుద్ధ నౌకలు

వచ్చేవారంలో రష్యా యుద్ధ నౌకలు తమ దేశానికి చేరుకుంటాయని క్యూబా ప్రభుత్వం ప్రకటించింది. ఐతే ఈ యుద్ధ నౌకల్లో అణ్వాయుధాలు ఏమీ ఉండబోవని కూడా స్పష్టంగా తెలియజేసింది. ఈ యుద్ధ నౌకలవల్ల ఎవరికీ ఎలాంటి బెదిరింపులూ, ప్రమాదం ఉండదని కూడా తెలియజేసింది. క్యూబా–రష్యా దేశాలమధ్య చారిత్రక అనుబంధం ఉందనీ, ఈ ఆదాన ప్రదానాలు ఈ అనుబంధాన్ని ప్రతిబింబింపజేస్తాయని క్యూబా విదేశీ మంత్రిత్వశాఖ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. అంతర్జాతీయ నిబంధనలు, చట్టాలకు లోబడే ఈ ఆదాన ప్రదానాలన్నీ జరుగుతున్నాయని పేర్కొంది. కరీబియన్ సముద్రంలో నౌకా విన్యాసాలు చేయడం కోసం రష్యా తన యుద్ధ నౌకలను మిత్రదేశాలు క్యూబా, వెనిజులాలకు పంపిస్తోందని అమెరికా ప్రభుత్వం గురువారంనాడు ఒక ప్రకటన చేసిన మరునాడే క్యూబా ప్రభుత్వం ఈ అధికారిక ప్రకటన చేసింది. 2022 ఫిబ్రవరిలో ఉక్రేన్‌లో యుద్ధం మొదలైనప్పటినుండీ రష్యా – అమెరికా దేశాలమధ్య గతంలో సర్దుమణియాయనుకున్న ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. క్యూబా ప్రభుత్వం చేసిన ప్రకటన ప్రకారం రష్యా యుద్ధం నౌకలు ఈనెల 12–17వ తేదీల నాటికి క్యూబాకు చేరుకుంటాయి.

## పాకిస్థాన్‌లో చైనా తరహా అభివృద్ధి నమూనా

### ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్

**బీజింగ్ :** చైనా అనుసరిస్తున్న అభివృద్ధి నమూనా (డవలప్‌మెంట్ మోడల్)నే పాకిస్థాన్ కూడా అనుసరిస్తుందని ఆ దేశ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ చెప్పారు. చైనాలో ఐదురోజుల పర్యటనకు వెళ్ళిన షెహబాజ్ షరీఫ్ మూడో రోజు పర్యటనలో భాగంగా నాలుగోసారి నిర్వహించిన 'పాకిస్థాన్–చైనా ఫ్రెండ్‌షిప్ బిజినెస్ రిసెప్షన్‌లో శుక్రవారంనాడు ప్రసంగించారు. చైనా తహారాలోగనుక పాకిస్థాన్ కూడావ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో కష్టపడి పనిచేస్తే ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొంది గొప్ప అభివృద్ధి సాధిస్తుందని, ఇదే తరహా అభివృద్ధి నమూనాను తమ దేశంలో అమలు చేస్తామని ఆయన ఉద్ఘాటించారు. ప్రపంచ దేశాల గౌరవ మర్యాదలు పొందాలంటే పాకిస్థాన్ ప్రజలకు కూడా ఇదే తరహాలో కష్టపడి పనిచేయడంతప్ప మరోమార్గం లేదని షరీఫ్ అన్నారు. అంతకు ముందు షరీఫ్ చైనా ఇంటర్నేషనల్ కో–ఆపరేషనల్ ఏజన్సీ దౌత్యవేత్త లూయో ఝూవోహూయితో సమావేశమైన ఇరుదేశాలమధ్య పరస్పర ప్రయోనాలపై చర్చించారు. మొదట ఆయన



చైనా పర్యటన దినచర్యలో ఆ దేశ ప్రధానమంత్రి లీ క్వియాంగ్‌ను కలిసి చర్చలు జరిపారు. చైనా–పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సిపిఇసి) సంరక్షణకు కట్టుబడి ఉండాలని నాయకులు ఇద్దరూ నిర్ణయించారు. ఈ ఆర్థిక కారిడార్ సఫలం కాకుండా చూడాలని కొంతమంది చేస్తున్న ప్రయత్నాలను వమ్ము చేయాలని ఈ నిర్మాణానికి కట్టుబడి ఉండాలని నాయకులు ఇద్దరూ నిర్ణయించుకున్నారు. పాకిస్థాన్‌లో ఈ ఏడాది ఫిబ్రవరి 8వ తేదీన సార్వత్రిక ఎన్నికల అనంతరం మొదటి సారి ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ చైనాలో పర్యటిస్తున్నారు. ఈనెల 9వ తేదీన ఆయన చైనా పర్యటన ముగుస్తుంది.

## దక్షిణాఫ్రికాలో జాతీయ ఐక్య ప్రభుత్వం

### రాజకీయ పార్టీలకు రామఫోసా ఆహ్వానం



**జోహన్నెస్‌బర్గ్ :** దక్షిణాఫ్రికాలో జాతీయ ఐక్యతా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్‌పార్టీ (ఎఎన్‌సి) నాయకుడు, ఆ దేశ అధ్యక్షుడు సైరిల్ రామఫోసా ప్రకటించారు. జాతీయ ఐక్యతా ప్రభుత్వం ఏర్పాటుకు తమ పార్టీ అంగీకరించిందనీ చెబుతూ రాజకీయ పార్టీలకు ఆయన ఆహ్వానం పలికారు. ప్రభుత్వాన్ని నడిపించేందుకు దేశంలో ప్రస్తుతం నెలకున్న రాజకీయ, ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఒక కార్యవిధాన పద్ధతి రూపొందిస్తామన్నారు. ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్‌పార్టీ 30 ఏళ్ళుగా ప్రభుత్వాన్ని నడిపిస్తూ సాధించుకున్న తిరుగులేని మెజారిటీని మే 29వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కోల్పోయింది. ఏకైన పెద్ద పార్టీగా అవతరించినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి భావసారూప్యతగల మిత్రపక్షాలపైనే ఆధారపడవలసి వస్తున్నది. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి పొద్దుపోయిన తర్వాత దేశాధ్యక్షుడు రామఫోసా జాతీయ ఐక్యతాప్రభుత్వ ఏర్పాటుకే మొగ్గు చూపినట్లు చెప్పారు. దక్షిణాఫ్రికా చారిత్రక పురుషుడు ఎ ఎన్ సి నాయకుడు నెల్సన్ మండేలా కూడా ఇదేవిధంగాఒకసారి జాతీయ సమైక్యతా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈసారి కూడా తాము అదే నమూనా అనుసరిస్తామని రామఫోసా ప్రకటించారు. ''జాతీయ సమైక్యతా ప్రభుత్వ ఏర్పాటుకు మేం అంగీకరించాం. దేశాన్ని అభివృద్ధిపథంలో ముందుకు నడిపించేందుకు ఇంతకంటే మంచిమార్గం లేదు'' అన్నారు. గురువారంనాడు రోజంతా ఎ ఎన్ సి జాతీయ కార్యవర్గ సమావేశంలో చర్చలు జరిపిన అనంతరం అర్ధరాత్రి దాటాక ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు.

దేశంలో తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలు ఉన్నాయనీ, ఆ ప్రాధాన్యతల ప్రకారమే ప్రభుత్వ పరిపాలన కొనసాగుతుందని అన్నారు. దక్షిణాఫ్రికాను అత్యధికంగా ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రధానంగా యువతరం అధికంగా ఉన్న ఈ దేశంలో నిరుద్యోగం వారిని వెంటాడుతున్నది. 1994 నుండీ ఇప్పటివరకూ ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్ దేశ సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిసారీ 60 శాతంకంటే ఎక్కువగానే మెజారిటీ సాధిస్తున్నది. ఐతే 2019 ఎన్నికల్లో ఈ పార్టీ ఓట్లశాతం 57.5 శాతానికి పడిపోగా, 2024 మే ఎన్నికల్లో 40.18 శాతానికి దిగజారి ఏకైకపపెద్దపార్టీగా మిగిలింది. దీంతో ఏ పార్టీకీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అర్హత రాలేదు.

## ఢిల్లీ వెళ్లిన సిఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పెద్దలతో చర్చించే అవకాశమున్నట్లు తెలిసింది. నామినేటెడ్ పోస్టుల భర్తీ, టిపిసిసి నూతన అధ్యక్షుడి ఎంపిక తదితర అంశాలపై చర్చించనున్నారు. శనివారం ఢిల్లీలో జరగనున్న సిడబ్ల్యూసి సమావేశానికి సిఎంతో పాటు సభ్యురాలిగా దీపాదాస్ మున్షీ, ప్రత్యేక ఆహ్వానితుడిగా వంశీచంద్ రెడ్డి, శాశ్వత ఆహ్వానితుడు దామోదర్ రాజనర్సింహలు హాజరు కానున్నారు.

## టీచర్ల బదిలీలు

(మొదటి పేజీ తరువాయి)

10వ తేదీ నుంచి 11వ తేదీ వరకు వ్యక్తిగత ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఈనెల 12న సీనియార్టి జాబితాను విడుదల చేస్తారు. 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు పదోన్నతులు ప్రక్రియ చేపడుతారు. 17న ఖాళీగా ఉన్న ఎస్‌జిటి పోస్టులను 18 నుంచి 20వ తేదీ వరకు సీరియారిటీ తుది జాబితాను ప్రకటిస్తారు. జూన్ 21 నుంచి 22 వరకు బదిలీల పక్రియను పూర్తి చేస్తారు. ఈ ప్రక్రియ మొత్తం 15 రోజుల్లో ముగించనున్నారు. అలాగే మల్టీజోన్ 2 పరిధిలో కూడా ఈనెల 8 నుంచి బదిలీల ప్రక్రియను మొదలు పెట్టినప్పటికీ ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణ చేపట్టి ఈ నెల 29 నుంచి 30వ తేదీ వరకు బదిలీల ప్రక్రియను ముగించనున్నారు. ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్‌ను విడుదల చేయడం పట్ల ఎస్‌టియు టిఎస్ అధ్యక్షుడు,పర్వత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియను సజావుగా పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. షెడ్యూల్ విడుల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెకంటేశంకు కృతజ్ఞతలు తెలిపారు.

## సెబీ దర్యాప్తు జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

పెరుగుతున్న ధరలవల్ల కలిగిన బాధలకు వ్యతిరేకంగా తీర్పు చెప్పారు.రాజ్యాంగంలో ప్రతిష్టించిన 'భారతీయ భావన'కు అనుగుణంగా తీర్పు చెప్పడం ద్వారా బిజెపిని వ్యతిరేకించి సవాలు చేసిన దేశ ప్రజలకు భారత కమ్యూనిస్టుపార్టీ అభినందనలు తెలియజేస్తున్నది. 'ఇండియా' కూటమిలో పార్టీలు కనబరిచిన పనితీరుకు అభినందనలు తెలియజేస్తున్న సందర్భంగా, కూటమిలోని భాగస్వామ్యపార్టీలమధ్య మరింత ఉత్తమస్థాయిలో సీట్ల సర్దుబాట్లు జరిగి ఉంటే బిజెపి గెలుచుకున్న స్థానాల సంఖ్య మరింత తగ్గిపోయి ఉండేదని కూడా సిపిఐ విశ్వసిస్తున్నది. మతపరంగా ప్రజలను విభజించేందుకు నరేంద్రమోడీ చేసిన విద్వేష ప్రసంగాలను అరికట్టడంలో భారత ఎన్నికల సంఘం విఫలం కావడాన్ని వ్యతిరేకిస్తూ కూడా సిపిఐ తన నిరసన తెలియజేయాలని కోరుకుంటున్నది ప్రజల ప్రాథమిక హక్కులను రక్షించేందుకు, వారికి అత్యుత్తమమైన భవితవ్యాన్ని అందించేందుకు సిపిఐ జన సమీకరణ చేయడంలో సిపిఐ 'ఇండియా' కూటమిలో ముఖ్యపాత్ర వహించడాన్ని కొనసాగిస్తుంది. వామపక్షాలకు, మొత్తంగా ఈ ఎన్నికల్లో ప్రత్యేకించి సిపిఐకి వచ్చిన ఫలితాలపై ఆత్మావలోకనం జరగాలని డిమాండ్ చేస్తున్నది. పూర్తి వివరాలు లభ్యమైన వెంటనే ఎన్నిల ఫలితాలపై పార్టీ విమర్శనాత్మకమైన సమీక్ష చేస్తుంది. ధనబలం, దాని దుర్వినియోగం ఈ ఎన్నికల సందర్భంగా జరిగింది. భారతదేశ ప్రజాస్వామ్యం ఎంతో శక్తిమంతమైనదైనందువల్ల ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. అందుకోసం సమగ్ర ఎన్నికల సంస్కరణలను చేపట్టవలసిన అవసరం ఉంది. ప్రభుత్వమే ఎన్నికల వ్యయం భరించాలనే విషయాన్ని పరిశీలించాలి. ఏడు విడతలుగా రెండు నెలలపాటు సుదీర్ఘంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగడం కూడా ఆచరణాత్మకం కాదు. అందువల్ల భవిష్యత్‌లో ఆవిధంగా సుదీర్ఘ ఎన్నికల ప్రక్రియను నివారించాలి. అదేవిధంగా ఎగ్జిట్ పోల్స్ ఏకపక్షంగా కొనసాగాయి. ఆకస్మికంగా స్టాక్ మార్కెట్ ఉవ్వెత్తున పైకిలేచింది. ఈ రెండు అంశాలు ప్రశ్నార్థకంగా మారాయి. అందువల్ల ఈ విషయాల్లో చాలా లోతైన విచారణ జరగాలి. సెబీ ద్వారా దీనిపై విచారణ జరపి ఆ నివేదికను పార్లమెంటుకు సమర్పించాలి'' అని సిపిఐ జాతీ కార్య వర్గం తన ప్రకటనలో డిమాండ్ చేసింది.

# వానాకాలం వచ్చినా తగ్గని విద్యుత్ డిమాండ్

### 9867 మిలియన్ యూనిట్లు విద్యుత్ వినియోగం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో వర్షాకాలం ఆరంభం అవుతున్నప్పటికీ వేసవి తరహాలో విద్యుత్ డిమాండ్ మాత్రం అసలు తగ్గడమే లేదు. ఎండల ప్రభావం కారణంగా ఈ వేసవిలో ఏ స్థాయిలో వినియోగం ఉండేదో ఇప్పడూ అదే స్థాయిలో కొనసాగుతోంది. వేసవిలో ఎండల నుండి ఉపశమనం పొందేందుకు ఏసిలు, ఫ్యాన్లు, కూలర్లు లాంటి వాటిని పెద్ద సంఖ్యలో వినియోగించుకున్నాం. గత నాలుగైదు రోజుల నుండి ఆ ఎండలు తగ్గి వర్షాలు కురుస్తుండడంతో ఏసిలు, కూలర్లకు పని చెప్పక పోయినా విద్యుత్ డిమాండ్ మాత్రం తగ్గడం లేదు. ఇందుకు కారణం పరిశ్రల రంగం ఈ సారి అధిక స్థాయిలో విద్యుత్‌ను వినియోగించుకుంటుండమే ప్రధాన కారణం. శుక్రవారం నాటి విద్యుత్ గణాంకాలను పరిశీలిస్తే రాష్ట్ర వ్యాప్తంగా 9867 మిలియన్ యూనిట్లు విద్యుత్తును వినియోగించుకున్నాం. సాధారణంగా ఈ స్థాయి విద్యుత్ ఒక్క వేసవిలోనే ఉంటుందని, అయితే పరిశ్రల రంగం విద్యుత్ వినియోగం కారణంగా డిమాండ్ ఆ స్థాయిలోనే పెరుగుతోందని విద్యుత్ శాఖ అధికార వర్గాలు తెలియజేస్తున్నారు. వర్షాలు కురుస్తున్న క్రమంలో అక్కడక్కడా కొన్ని విద్యుత్ పోల్స్ కూలడం, లేదా ట్రాన్స్‌ఫార్మర్లు ఒరిగి పోవడం లాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని, ఇన్నాళ్లు జిల్లాల వారీగా జరగ్గా తాజాగా హైదరాబాద్‌లో ఇలాంటివి కనిపిస్తున్నాయని చెబుతున్నారు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆ శాఖ మంత్రి, డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను అప్రమత్తం చేస్తూ వస్తున్నారు. వివిధ శాఖల వారీగా సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్న మంత్రి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం సందర్భంగానూ అధికారులకు తగిన దిశా నిర్దేశం చేశారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం పరిశ్రమల రంగం విషయంలో ముందుకు సాగుతోంది. ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహిస్తామని ప్రభుత్వం చెప్పడంతో గతంలో కంటే కూడా ఈసారి వివిధ పరిశ్రమలు పని చేస్తున్నాయి. ఈ క్రమంలోనే భారీగా విద్యుత్‌ను వినియోగించుకుంటున్నాయి.



## ఇంటర్ బోర్డ్ ముట్టడి

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో పరస్పరం తోపులాటలు జరిగాయి. నిరసనకు దిగిన వారిని పోలీసులు అరెస్ట్ చేసి, బేగంబజార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంతకుముందు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రయివేట్, కార్పొరేట్ కళాశాలల ఫీజులు దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. అనుమతులు ఒక చోట, తరగతులు మరోచోట నిర్వహిస్తూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాతున్నాయని, విద్యార్థుల సంక్షేమం పట్టించుకోకుండా మార్కులు, ర్యాంకులే వారి లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. నారాయణ, శ్రీచైతన్య ఇతర కార్పొరేట్ విద్యాసంస్థలు ఆకర్షణీయమైన కోర్సుల పేర్లతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నప్పటికీ, వారిపై కనీసం పర్యవేక్షణ లేదని మండిపడ్డారు. ఇంటర్ నిబంధనలు పాటించకుండా, ఫైర్ సేఫ్టీ, బిల్డింగ్‌లకు ఎటువంటి నాణ్యత ప్రమాణాలు లేకుండా, వ్యాపార సముదాయాలు నిర్వహించే వాటిలో తరగతులను నిర్వహిస్తున్నారని, ఏదైనా ప్రమాదం సంబభవిస్తే విద్యార్థులను కాపాడలేని పరిస్థితి ఉంటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇంటర్ నిబంధనలు పాటించని,అనుమతులు తీసుకోని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని కళాశాలల జాబితాను బహిర్గతం చేయాలరని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కళాశాలల్లో జరిగే దారుణాలను న్యాయస్థానాలు సుమోటాగా స్వీకరించి విచారణ చేపట్టాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి, ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు గ్యార నరేష్, గ్యార క్రాంతి, రఘురామ్ ,నాగ జ్యోతి, రెహమాన్, నెల్లి సత్య, బరిగెల వెంకటేష్, లెనిన్ రాష్ట్ర నాయకులు మడుపల్లి లక్ష్మణ్ ,శృతి, శివ,వంశీ, చైతన్య, అన్వర్, హరీష్, చిన్న, యూనస్, అరుణ్, వినోద్, సాయి, పార్థసారథి,దత్తురెడ్డి, సన్నీ, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధాన్ని ఎత్తివేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్, ఇంటర్నేషనల్ కమోడిటీ ఇనిస్టిట్యూట్ అధ్యక్షుడు జెరెమై జ్వింజర్, జెరిమీజ్వింగర్ , ఐసిఐ సహాలదారు అల్డాస్ జంగయ్య, ప్రపంచ బియ్యం ఎగుమతిదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ప్రేమ్ గార్గ్, బి.వి.కృష్ణరావు, తెలంగాణ రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు నాగేందర్, ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డిలతో పాటు భారత్ సహా 25 దేశాల ప్రతినిధులు, ఐసిఎఆర్ అనుబంధ ఐఐఆర్‌ఆర్ శాస్త్రవేత్తలు, రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధులు, రైతులు మొత్తం 250 మందిపైగా ఈ సదస్సుకు హాజరయ్యారు.

**భారత్ రైస్ బాండాగారంగా తెలంగాణ : మంత్రి తుమ్మల**

వరి పంటకు ఎంతో అనువైన తెలంగాణ రాష్ట్రం ధాన్యం ఉత్పత్తిలో రెండవ స్థానంతో భారత దేశ రైస్ భాండాగారంగా ఉండదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ప్రపంచంలోనే ధ్యానం ఎగుమతుల్లో 45 శాతం మార్కెట్ షేర్‌తో భారత్ ప్రథమ స్థానంలో ఉందని, 2030 నాటికి మరింత పెద్ద ఎత్తున ఎగుమతులను పెంచే దిశా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో రైతులు దాదాపు 220 రకాల ధాన్యాన్ని పండిస్తున్నారని, అందులో సోనామసూరి, సాంబ మ సూరి, హెచ్‌ఎంటి, 1010 బాయిల్ ఐ ఆర్ 64 స్టీమ్ రైస్ వంటి పలు రకాల బియ్యం 100 దేశాలకు పైగా ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. అయితే ఇందులో తెలంగాణ సోనా రకం బియ్యం ప్రపంచవ్యాప్తంగా బహుళ ప్రాచుర్యం పొందిందన్నారు. భారత్‌లో తొలిసారిగా జరుగుతున్న ప్రపంచ వరి శిఖరాగ్ర సదస్సు ఎగుమతులకు విస్తృతమైన మార్కెట్ అవకాశాలు కల్పించడంతో పాటు ప్రపంచస్థాయిలోని కీలకమైన వర్తకులతో స్థానిక వ్యాపారులు కలిసి పని చేసే వేదికగా ఉపకరిస్తుందని విశ్వసిస్తున్నానని తెలిపారు.

**ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రెండవ స్థానం: మంత్రి ఉత్తమ్**

దేశంలోనే అత్యధిక వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రెండవ స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. అన్నదాతలకు సాగునీటి మొదలు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఇన్‌పుట్ సబ్సిడీ అందించడంతో పాటు రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందన్నారు. ఇక్కడ 3,000లకు పైగా అత్యాధునిక రైస్ మిల్లులు ఉన్నాయని, మరింత అత్యాధునిక యంత్రాలు కొనుగోలు, సమాచారం మార్పిడికి ఈ సదస్సు మరింత ఉపయోగపడుతుందని ఆశిస్తున్నామని, ఇందుకు కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు.

**రైతుల భాగస్వామంతో ప్రత్యేక కమాడిటీస్ కమిటీలు ఏర్పాటు చేయాలి : చిన్నారెడ్డి**

రైతుల కష్టానికి సరైన ఫలితం దక్కాలంటే ఇజ్రాయిల్ దేశం తరహాలో 50 శాతం రైతుల భాగస్వామంతో ఇక్కడ కూడా కమాడిటీస్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలనిరాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి కోరారు. తెలంగాణలో వరి పండిస్తున్న రైతులకు ప్రభుత్వం అన్ని విధాలు అండగా ఉంటుందని, దీంతో ఉత్పత్తి సైతం అదే స్థాయిలో పెరుగుతోందన్నారు. తెలంగాణ ప్రధాన పంటలు వరి, పత్తి కాగా, పెరుగుతున్న కూలీల రేట్లతో పాటు ఇతర ఖర్చుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అయితే రైతులకు అత్యాధునిక వ్యవసాయ పనిముట్లను అందించడంతో ఖర్చు తగ్గి రైతుకు లాభంజరిగే అవకాశం ఉందన్నారు.

## పట్టభద్రులు పట్టం!

(మొదటి పేజీ తరువాయి)

గెలుపు కోట ప్రకారం 1,55,095 ఓట్లు సాధిస్తారో వారే విజేతలుగా నిలుస్తారు. 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,22,813 ఓట్లు రాగా, బిఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి 1,04,248 , బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి 43,313, అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కు 29,697 ఓట్లను సాధించగలిగారు. ఈ ఓట్లతో గెలుపు కోటా ఎవరికి రాకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించారు. గురువారం రాత్రి నుంచి మొదలైన రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఒక్కో అభ్యర్థి ఎలిమినేషన్ అవుతున్న క్రమంలో తీన్మార్ మల్లన్నకు ఓట్ల సంఖ్య పెరుగుతూ వచ్చింది. 47వ స్వతంత్ర అభ్యర్థి బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్ ఎలిమినేషన్ అయినప్పటికీ తీన్మార్ మల్లన్నకు 1,24,899 ఓట్లు రాగా ఏనుగుల రాకేష్ రెడ్డికి 1,05,524, ప్రేమేందర్‌రెడ్డికి 43,956 ఓట్లను సాధించారు. మిగిలిన అభ్యర్థులలో బక్క జెడ్సన్, పాలకూరి అశోక్ ఓట్ల లెక్కింపు అనంతరం బిజెపి అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిలకు వచ్చిన రెండవ ప్రాధాన్యత ఓట్లు ఎవరికి వస్తాయనే దానిపై గెలుపు ఆశలు ఉన్నాయి. అయినా మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తన ప్రత్యర్థి బిఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిపై 18,565 ఓట్ల మెజార్టీతో ముందంజలో ఉండటం. ప్రతి ఎలిమినేషన్ రౌండ్‌లో తీన్మార్ మల్లన్నకే అత్యధిక ఓట్లు రావడంతో మల్లన్న గెలుపు దిశగా ముందంజలో ఉన్నారు.

**పారదర్శకంగా రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు**

శాసన మండలి ఉప ఎన్నికల ఫలితాలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఎవరికి మెజార్టీ రాకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్లను లెక్కింపు ఎలిమినేషన్ ద్వారా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు అర్ధరాత్రి వరకు వెలువడే అవకాశముందన్నారు.

## బ్యారేజీ నిర్మిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

జీవన్ రెడ్డి, భూపాలపల్లి ఎంఎల్‌ఎ గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరె, ఎంపిపి రాణీబాయి, జడ్‌పిటిసి గుడాల అరుణ తదితరులు పాల్గొన్నారు.

**యుద్ధ ప్రాతిపదికన బ్యారేజ్ పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలి**

సుందిళ్ళ బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, గుత్తేదారు ఏజెన్సీలను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మించిన మూడు బ్యారేజ్ ల సందర్శనలో భాగంగా శుక్రవారం రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంథని మండలం సిరిపురం గ్రామం వద్ద నిర్మించిన సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ ను సందర్శించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్‌ను ఆసాంతం మంత్రి పరిశీలించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అందించిన సూచనల ప్రకారం మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిలో ఆశించిన మేర ఫలితం కనపడటం లేదని, అవసరమైన మేర అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు వేగవంతం చేయాలని మంత్రి అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, ప్రతి పనికి సంబంధించి నిర్దేశిత సమయాన్ని నిర్దేశించుకొని దానిలోపు ఆ పని పూర్తి చేసే విధంగా ఏజెన్సీలు పనిచేయాలని, ఏ పని ఎప్పటి వరకు పూర్తవుతుందో కాగితంపై షెడ్యూల్ రూపొందించి అందించాలని మంత్రి ఆదేశించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ సమీపంలో గల పంప్ హౌస్ సంరక్షణ కోసం నిర్మిస్తున్న కట్ట వల్ల స్థానికులకు కలిగే నష్టాన్ని స్థానిక మంత్రివర్యులు తో కలిసి అంచనా వేసి వాటి పరిష్కార మార్గాలను సూచిస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు. ప్రాజెక్టు ఈ.ఎన్.సి అనిల్ కుమార్ జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న పనుల వివరాలను మంత్రికి వివరించారు.

ప్రజాపక్షం

శనివారం, జూన్ 08

# నవీన్ పట్నాయక్ ఆశ నిరాశ

వరుసగా ఆరవ పదవీకాలం చేబట్టి సరికొత్త రికార్డు నెలకొల్పే అవకాశం ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ చేజారింది. లోక్‌సభతో పాటు రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో పట్నాయక్ నాయకత్వంలోని బిజూ జనతాదళ్ అధికారం కోల్పోయింది. 24 సంవత్సరాల 3 మాసాలు అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్ అధికార దండాన్ని భారతీయ జనతాపార్టీకి అప్పగించారు. అయితే ఒడిశా ఓటర్లు ఆయన్ను పూర్తిగా తిరస్కరించారనలేము. బిజెడికి 40.22శాతం ఓట్లు లభించాయి. కాగా బిజెపి 40.07శాతం ఓట్లతో స్వల్పంగా వెనుకబడినా అది ఎక్కువ సీట్లు గెలుచుకోగలిగింది. 147 స్థానాలున్న శాసనసభలో బిజెపి 78 సీట్లు గెలుపొందగా, బిజెడికి 51 దక్కాయి. లోక్‌సభ ఓట్లలో బిజెడి పరిస్థితి అనూహ్యంగా మరీ ఘోరం. దాని ఓటువాటా 37.46 శాతానికి తగ్గగా, బిజెపి ఓటు శాతం 45.41కి పెరిగింది. బిజెడి ఓటర్లలో గణనీయమైన భాగం అసెంబ్లీలో సొంత పార్టీకి ఓటేయగా, లోక్‌సభ స్థానాల్లో బిజెపిని ఎంచుకున్నారన్నది స్పష్టం. పర్యవసానంగా బిజెపి ఒక్క సీటుకు పరిమితం కాగా బిజెపి 19 గెలుపొందింది. దేశ వ్యాప్తం (రెండుకు భిన్నమైన ఈ తీర్పు కేంద్రంలో నరేంద్రమోదీ మూడవ పదవీ కాలం అందుకునేందుకు దోహదకారిఅయింది. అయితే నవీన్ పట్నాయక్ లాంఛనంగా ఎన్‌డిఎలో భాగస్వామి కాకపోయినా బిజెపికి మిత్రునిగా మెలుగుతూ దాని బిల్లులన్నిటికీ అనుకూలంగా చేతులెత్తే పాత్ర పోషిస్తున్నందున ఒకవేళ బిజెడి ఎక్కువ సీట్లు గెలిచిఉన్నా అవి నిస్సందేహంగా మోదీనే బలపరిచేవి.

ఒడిశా ప్రజలు బిజూ పట్నాయక్ కుటుంబాన్ని అమితంగా ప్రేమించారు. కాంగ్రెస్‌లో ఆయన తిరుగులేని నాయకుడు. తర్వాత జనతాదళ్ రాజకీయాల్లోకి వచ్చా రు. అయితే దురదృష్టవశాత్తు ఆయన విమానప్రమాదంలో మరణించడంతో విదేశాల్లో విద్యాభ్యాసం లేని కుమారుడు నవీన్ పట్నాయక్ ఆయన రాజకీయ వారసత్వం స్వీకరించారు. ఒరియా భాష మాట్లాడలేకపోయినా నవీన్‌ను ఒడిశా ప్రజలు అంగీకరించారు. దాదాపు పదేళ్ల బిజెపి, బిజెడితో సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండింది. దాని అధికార ఆశలు పెరగటంతో నవీన్ తెగతెంపులు చేసుకున్నారు. గత 15 సంవ త్సరాలుగా బిజెపి ప్రతిపక్షానికే పరిమితమైంది. 2024 ఎన్నికలకు ముందు రెండు పార్టీలు జట్టుకట్టేందుకు సీట్ల సర్దుబాటుపై చర్చలు జరిపాయి. అవి చివరకు విఫలమైనాయి. పట్నాయక్ వ్యక్తిగత సహాయకునిగా వ్యవహరిస్తున్న రాజకీయవేత్తగా మారిన పూర్వ ఐఎఎస్ అధికారి వి.కె. పాండియన్‌ను ఇందుకు బాధ్యునిగా బిజెపి భావించింది. అతను తమిళ మూలాలు వారికి కలిసివచ్చాయి. పట్నాయక్ ఆరోగ్యం సంతృప్తికరంగా లేదని, పాండియన్ అతని వారసుడు కాబోతున్నాడంటూ బిజెడిలో తంపులు పెట్టే, ప్రజల్లో ఆ పార్టీ పట్ల వ్యతిరేకతను పెంచే వ్యూహాన్ని బిజెపి ఎంచుకుంది. ఒడిశాకు తమిళుని నాయకత్వామా అని ఒడియన్‌ల ఆత్మాభిమానానికి విజ్ఞప్తి చేస్తూ ''అత్మగౌరవ'' ప్రచారం చేపట్టింది. ప్రధానమంత్రి మోదీ సైతం నవీన్ పట్నాయక్ తనకు మంచి మిత్రుడంటూనే ఆయన ఆరోగ్యం, రాజకీయ వారసత్వంపై అనుమానాలు వ్యక్తం చేశారు. తన ఆరోగ్యం బాగానే ఉందని, ఎన్నికల ప్రచారంలో పాల్గొనటం ప్రజలు చూస్తున్నారని పట్నాయక్ విన్నవించుకున్నా, నిజం గడపదాటేలోపు అబద్ధం ఊరంతా చుట్టువస్తుందన్న సామెతగా బిజెపి ప్రచారాన్ని కొందరు నమ్మారు. పర్యవసానంగా అత్యంత వెనుకబడిన రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధిలోకి తెచ్చినప్పటికీ నవీన్ పట్నాయక్‌కు పరాజయం తప్పలేదు.

బిజెపి చెంతకు చేరిన ప్రాంతీయ పార్టీల పరిస్థితి నమ్మి నానబోస్తే పుచ్చిబద్దల య్యాయన్న సామెతను గుర్తుకు తేక మానదు. ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి, తెలంగాణలో మోదీ మొదటి పదవీకాలంలో టిఆర్‌ఎస్ అంతకు ముందు ఉత్తర ప్రదేశ్‌లో బిఎస్‌పి తమ రాష్ట్రాల్లో తమ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా తమకు దన్నుగా ఉంటుందని బిజెపి పంచన చేరితే ఏమైందో చూశాం. ప్రాంతీయ పార్టీలను చీల్చటమో, మింగటం ద్వారా బల పడ టం దానికి అలవాటు. మహారాష్ట్రలో రెండు రాజకీయ పార్టీలను నిలువునా చీల్చటం, కాంగ్రెస్ ముఖ్యుల్ని ఆకర్షించటం చూశాం. సొంతంగా మెజారిటీ లేని అనేక రాష్ట్రాల్లో ప్రత్యర్థి ఎమ్మెల్యేలకు గాలం వేసి అధికారం చేజిక్కించుకోవటం చూశాం. బిజెడి అందుకు మినహాయింపు కాబోదు.

# నరేంద్ర మోదీ అహంకారానికి దెబ్బ

## లోక్‌సభ ఫలితాల విశ్లేషణ



సురవరం సుధాకర్‌రెడ్డి
మాజీ ఎంపి, సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి

ఎన్నికల ఫలితాల తర్వాత అనేక విశ్లేషణలు వచ్చాయి. ఇంకా వస్తాయి. కేంద్రంలో బిజెపి పార్లమెంటు సభ్యుల సంఖ్య తగ్గటం అనేక మందికి ఒకరిలీఫ్. తనకు తాను దైవదూతగా ప్రకటించుకున్న నరేంద్ర మోదీ అహంకారానికి దెబ్బ తగిలింది. ప్రత్యర్థుల మీద అనేక అన్యాయమైన ఆరోపణలు, ''కాంగ్రెస్ వస్తే అయోధ్య రామాలయాన్ని కూల్చివేస్తారని'', ''హిందూ మహిళల పుస్తెలు లాక్కొని ముస్లిములకిస్తారని'' ఆయన చేసిన దౌర్భాగ్య ప్రచారం పని చెయ్యలేదు. కాని ప్రధాని స్థాయిని దిగజార్చింది. మోదీ ప్రచారం, అమెరికా వియత్నాంపై దాడిలో ''కార్పెట్ బాంబింగ్'' చేసిన విషయం గుర్తుకు తెస్తుంది. కార్పెట్ బాంబింగ్ అంటే గెరిల్లా యోధులను ఏరివేయటానికి వియత్నాంలో ప్రతి అంగుళం భూభాగంపైన బాంబులు వేసింది. నేఫాం బాంబులు ఉపయోగించింది. విత్తన బంతులలాగా గుండు సూదుల బంతులు తయారుచేసి గ్రామాల మీద వేసింది. విషవాయువును ఉపయోగించింది. ఐనా ఓడిపోయింది. అది వేరే కథ.

మోదీ ప్రతిపక్ష పార్టీలను చీల్చాడు. చిన్న పార్టీలను బలహీనపరిచాడు. దగ్గరకు తీసినట్లే తీసి వాటిని నిర్వీర్యం చేసాడు. పంజాబులో అకాళీదళ్ పార్టీని,హర్యానాలో చౌతాలా పార్టీనితీసి పారేసాడు. ఢిల్లీ ముఖ్యమంత్రిని, జార్ఖండ్ ముఖ్యమంత్రిని అరెస్టు చేసి జైల్లో పెట్టించాడు. తెలంగాణలో కెసిఆర్ కుమార్తె కవితను అరెస్టు చేసి జైల్లో పెట్టించాడు. మధ్యప్రదేశ్‌లో, గుజరాత్‌లో కాంగ్రెస్ నాయకులను తన పార్టీలోకి తీసుకోవడమేగాక, వారి అభ్యర్థులను కొనుగోలు చేసి ఉపసంహరింపజేసాడు.మహారాష్ట్రలో శివసేన, ఎన్‌సిపి పార్టీనుచీల్చి,వారి నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసాడు. వారి ప్రభుత్వాన్ని పడగొట్టాడు.కాంగ్రెస్ మ్యానిఫెస్టో ముస్లింలీగ్ మ్యానిఫెస్టోలాగా ఉందని ప్రచారం చేసాడు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఇన్‌కంటాక్స్ దళాలను ఆల్సేషన్ కుక్కలలాగ ప్రత్యర్థుల మీద ప్రయోగించాడు.నలభై ఏళ్ళనాటి కచ్చాతీవును, కాంగ్రెస్, డిఎంకెలు శ్రీలంకకు ధారాదత్తంచేసాయని, మత్స్యకారులకు అన్యాయం జరిగిందని ఆరోపించాడు. కేరళ సిఎం కుమార్తెపైన ఒక తప్పుడు కేసు రుద్దాడు.

ఎన్నికల కమిషన్‌లో సభ్యులను నియమించే చట్టం మార్చి, ఒక సభ్యునితో రాజీనామా చేయించి, తనకు అనుకూలమైన సభ్యులను నియమించుకున్నారు. సర్వ సైన్యాధిపతి రిటైర్ ఐతే ఒక నెల పదవి పొడిగించడం, అనేక అనుమానాలు దారి తీసింది. ప్రశ్నిస్తే సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగుతారా అని ఆగ్రహించాడు. గోబెల్స్ సిగ్గుపడే విధంగా అవలీలగా అబద్ధాలు చెప్పాడు.

ఇండియా కూటమి గట్టి పోటీనిచ్చింది. దేశవ్యాపితమైన ప్రచారం దీటుగా సాగించారు. కాని సంపూర్ణ ఐక్యత రాలేదు. ఇండియా కూటమి బలం పెరిగింది. ఇండియా కూటమి బలం పెరిగేందుకు యు.పి, పశ్చిమబెంగాల్, తమిళనాడు, మహారాష్ట్రలు తోడ్పడ్డాయి. తెలంగాణలో, రాజస్తాన్‌లో, కర్నాటకలో కాంగ్రెస్ సీట్లు పెరిగాయి. కాని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో తగినన్ని సీట్లు రాకపోవడం వారు సమీక్షంచుకోవాలి. బిజెపికి బిహార్, గుజరాత్ బాగా సహాయపడ్డాయి.నాగాల్యాండ్‌లో, పాండిచ్చేరిలో, లక్షద్వీప్, మణిపూర్‌లో కాంగ్రెస్ సీట్లు గెలవడం, గోవాలో ఒక సీటు గెలవడం, కాంగ్రెస్ పునరుజ్జీవానికి దోహదపడుతుంది. అయోధ్యలో బిజెపి ఓటమి రామాలయం నాటకం పని చేయలేదని అర్థమౌతుంది. అధికారం దరిదాపునకు 60 సభ్యుల తేడా దూరంలో ఉన్నారు.



బిజెపి 240 సీట్లకు పరిమితమై చంద్రబాబు, నితీశ్‌ల ఊతకర్రల సహాయం మీద ఆధారపడి ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుంది. చంద్రబాబు రెండు పర్యాయాలు, నితీశ్ మూడు పర్యాయాలు ఎన్‌డిఎలోకి వెళ్ళి, బయటకు వచ్చినవారే. నమ్మకం లేని సహచరులని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతానికి వారు బిజెపిని పూర్తిగా నమ్మరు. బిజెపి వాళ్ళను నమ్మదు.బిజెపిని బయట నుండి బలపరిచిన వై.ఎస్.ఆర్.జగన్ పార్టీ, భారతీయ రాష్ట్ర సమితి, ఆలిండియా అన్నా డిఎంకె పార్టీలు , ఒడిషాలో నవీన్ పట్నాయక్ బిజూ జనతాదళ్ పార్టీ తీవ్రంగా దెబ్బతిన్నాయి. వీటి పనైపోయిందని భావించడం సరైంది కాదు. పుంజుకునే అవకాశాలుంటాయి. ఇప్పుడు చంద్రబాబు, నితీశ్ చక్రం తిప్పుతారని, అనేక మంత్రి పదవులు కోరుతున్నారని, స్పీకర్ పదవి కూడా బాబు కోరుతున్నాడని వార్తలు వస్తున్నాయి. బిజెపి స్పీకర్ పదవిని ఇవ్వదు. ఆంధ్రాకు స్పెషల్ స్టేటస్ ఇవ్వదు. టిడిపి, జనతాదళ్ లేకపోయినా నిలదొక్కుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని మంత్రి పదవులు ఒక్కొక్క పార్టీకి రెండు, మూడు ఇవ్వవచ్చు.

ఏడుగురు స్వతంత్రులున్నారు. ఇద్దరు టెర్రరిస్టు ఆరోపణలతో ఉన్నారు. వారు బలపరిస్తే జైలు నుండి బయటకొస్తారు. ఇతరులను కొనవచ్చు. అకాలీదళ్ ఇండియా కూటమిలోకి వెళ్ళలేదు గనుక బిజెపితో ఉంచవచ్చు. కేసుల భయంతో జగన్ కూడా ఎన్‌డిఏకు మద్దతు ఇవ్వవచ్చు. అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఎంపిలు కాంగ్రెస్‌తో సహా ఇండియా కూటమిలో ఉండవచ్చు.

కొత్త ప్రభుత్వం సంకీర్ణం కనుక దూకుడు తగ్గవచ్చునన్న అభిప్రాయం కొందరిలో ఉంది. ఏడవ తేదీన ఎన్‌డిఏ పార్లమెంటు సభ్యులు, మిత్రపక్షాల నాయకులతో పాత పార్లమెంటు భవనంలో జరిగిన సమావేశంలో నరేంద్ర మోదీ ఉపన్యాస ధోరణిని బట్టి అలాంటిదేమి ఉండకపోవచ్చు. వాగాడంబరం, ప్రతిపక్షాల మీద దాడి పాత పద్ధతిలోనే కొనసాగింది. స్పెషల్ స్టేటస్ ఇస్తానని మోసం చేసినా, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్ముతానని పట్టుబట్టినా, ఆంధ్రప్రదేశ్‌లో బిజెపిని కొన్ని సీట్లలో గెలిపించారు. చంద్రబాబుకు, పవన్ కల్యాణ్‌కు ఓట్లు వెయ్యటం వేరు. బిజెపికి వెయ్యటం వేరు. ఆంధ్రలో ఎవరు గెలిచినా బిజెపికి మద్దతిస్తారని ముందు నుండి అనుకున్నదే. చంద్రబాబు మీద కేసులు పెట్టి జైలుకు పంపి భయానక వాతావరణం సృష్టించి, చంద్రబాబును, బిజెపితో ఎన్నికల ఒప్పందానికి జగన్‌మోహన్‌రెడ్డి నెట్టాడు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్–వామపక్షాలు పుంజుకోలేకపోవడం, రాష్ట్ర రాజకీయాలకు నష్టం కలిగిస్తుంది.

''కాంగ్రెస్ రహిత భారతదేశం'' అన్న అమిత్ షా నినాదం కార్యాచరణలోకి రాకపోగా, ఆ పార్టీ మరింత బలోపేతమైంది. అసలు యుద్ధం రాబోయే రోజుల్లో ఉంది. వామపక్షాలు చాలా స్వల్పంగా ఐదు నుండి 8 స్థానాలకు (ఆర్‌ఎస్‌పి)తో కలుపుకుంటే 9 స్థానాలకు పెరిగింది. ఇది చాలదు. కేరళలో వామపక్షాలకు ఒక్క సీటు మాత్రమే రావడం దిగ్భ్రాంతి కలిగించింది.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా మౌలిక సమస్యలు పరిష్కారం కావన్న మాట వాస్తవమే. ఐనా గుడ్డికంటే మెల్ల కన్ను మేలన్నట్లుగా పెద్ద శతృవును ఓడించేందుకు, ప్రతిపక్ష బూర్జువా పార్టీలను బలపరచడం వామపక్షాలకు అనివార్యం.

మన దేశంలో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి పరిమితులు ఉన్నాయి. సంవత్సరాల తరబడి తప్పుడు కేసుల్లో మేధావులను అరెస్టు చేసి, చార్జిషీటు లేకుండా, బెయిల్ లేకుండా చేస్తున్న పరిస్థితుల నుండి బయట పడేందుకు కోర్టులకు ధైర్యం కావాలి. నిజాయితి అధికారులకు సాహసం పెరగాలి. భావ ప్రకటనా స్వేచ్ఛకు, ఊపిరి తీసుకునేందుకు , ప్రజాసమస్యలపై ఆందోళనలు పోరాటాలు సాగించేందుకు, అబద్ధాల నుండి, అసత్యాల నుండి, తప్పుడు దాడుల నుండి, కుహనా దేశభక్తుల నుండి ఫాసిస్టు ధోరణుల నుండి, దేశాన్ని కాపాడేందుకు ప్రత్యామ్నాయ ప్రభుత్వం వస్తే, అవకాశాలు పెరుగుతాయని ప్రజలు విశ్వసించారు. బలమైన ప్రతిపక్షం ప్రజలలో కొంత వరకు విశ్వాసాన్ని నింపుతుంది. వామపక్షాల పోరాటాలు రాబోయే కాలంలో ముఖ్యం. అధిక ధరల మీద, నిరుద్యోగం మీద, దళితులు, మైనారిటీలపై దాడులకు వ్యతిరేకంగా, కార్మికుల హక్కుల రక్షణ, కోసం రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, నిరంతర పోరాటాలు తక్షణావసరం. భిన్న భాషలు, మతాలు, సంస్కృతుల భారత దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడుకునేందుకు వామపక్ష,సెక్యూలర్, ప్రజాతంత్ర పార్టీల, శక్తులు ఐక్యతతో పోరాటం సాగించాలి.

## ఆకాశానికి ఎలివేటర్లు?

బహుల అంతస్థుల భవనాల్లో ఉపయోగించే లిఫ్ట్ లేదా ఎలివేటర్‌ను ఇంకా విస్తృత పరచి, ఆకావం అంచుల వరకూ వేస్తే ఎలా ఉంటుంది? సాధ్యాసాధ్యాల మాట ఎలావున్నా, ఈ ఆలోచన మాత్రం అద్భుతంగా ఉంది. 2050 సంవత్సరంలోగా స్పేస్ ఎలివేటర్‌ను సిద్ధం చేయనున్నట్టు జపాన్ ప్రకటించడంతో, ఈ ఆలోచనపై మరోసారి చర్చ మొదలైంది. నిజానికి భూమి నుంచి ఇతర గ్రహాలకు ఎలివేటర్‌ను నిర్మించాలన్న ఆలోచన రష్యా శాస్త్రవేత్తలది. 1895లో కాన్‌స్టాంట్లాన్ స్రాల్కోవ్‌స్కీ మొట్టమొదటిసారి ఈ ప్రతిపాదన చేశాడు. ఎలివేటర్ నిర్మాణం కష్టమేమోగానీ, అసాధ్యం మాత్రం కాదని



స్పష్టం చేశాడు. సుమారు 75 సంవత్సరాల తర్వాత, 1960 దశకాల్లో యున్ అర్టుసుతనొవ్ ఈ ప్రతిపాదనను బలపరిచాడు. కొంత వరకూ పరిశోధన కూడా జరిపాడు. కానీ, అతని మృతితో, ఆ ప్రయత్నాలకు తెరపడింది. తాజాగా జపాన్ శాస్త్రవేత్తలు ఈ మాట చెప్పడమేకాదు..పనులు కూడా ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. మరో పాతికేళ్లలో స్పేస్ ఎలివేటర్ (స్పేస్ బ్రిడ్జి, స్టార్ ల్యాడర్, ఆర్బిటర్ లిఫ్ట్ అని కూడా అంటారు) నిర్మాణం సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. భూమి నుంచి అంతరిక్షంలోని గ్రహాలకు, కనీసం అంతరిక్ష పరిశోధనా కేంద్రాల వరకూ నిర్మించబోయే స్పేస్ ఎలివేటర్ నమూనాలు, సాంకేతిక అంశాలపై కసరత్తు చేస్తున్నారు. వీరి ప్రయత్నం సఫలమైతే, అతి తక్కువ సమయం, తక్కువ ఖర్చుతో వస్తువులను గ్రహాలపైకి పంపవచ్చు. ఇలావుంటే, జపాన్‌లోని ఒబాయాషి కార్పొరేషన్ స్పేస్ ఎలివేటర్ నిర్మాణాన్ని ఇప్పటికే మొదలుపెట్టినట్టు తెలిపింది. 2012లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు వచ్చే ఏడాది చివరి నాటికి పూర్తవుతుందని, ఇందు కోసం ఇప్పటికే 100 బిలియన్ డాలర్లు ఖర్చు చేశామని ప్రకటించింది. ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలు ఎలావున్నా, మరో పాతికేళ్లలో స్పేస్ ఎలివేటర్లు సాధ్యమని జపాన్ శాస్త్రవేత్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రయత్నం సఫలమైతే, ఇప్పుడు విమానాల్లో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తిరుగుతున్నట్టు, అప్పుడు వివిధ గ్రహాలకు సులభంగా ప్రయాణం చేయవచ్చు. ఇప్పుడు అంతరిక్ష యానానికి అయ్యే ఖర్చుతో పోలిస్తే, స్పేస్ ఎలివేటర్ ద్వారా వెళ్లడం చాలా చాలా చౌకైనదని అంటున్నారు. లెట్ అజ్ హోప్ ది బెస్ట్.

# ఎన్నికల ఫలితాల రోజే ప్రజలపై పడిన భారం



ఎస్.బాల్‌రాజ్
8074246685

స్టాక్ మార్కెట్లు ఎగ్జిట్ పోల్స్ కట్టిన ఆశల పల్లకికి ఉత్సాహపడిన పెట్టుబడిదారులు, బడావ్యాపారస్తులు షేర్ మార్కెట్లో పెట్టిన పెట్టుబడులకు రూ.14 లక్షల కోట్ల లాభం జూన్ 3న వస్తే, గత మూడేళ్లలో సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాలతో కొనసాగగా పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ఎగ్జిట్‌పోల్స్ ప్రకటించినట్టుగా కాకుండా వ్యతిరేకంగా వస్తున్న ఫలితాలకు గతంలో వచ్చిన లాభం కంటే ఎన్నికల ఫలితాల రోజు లాభాలు కరిగిపోయా యి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కావాల్సిన మెజారిటీ బిజెపికి సొంతంగా వచ్చే సంకేతాలు లేకపోవటంతో ఉదయం నుండి మదుపరులు ఒక్కసారిగా షేర్ల అమ్మకాలకు తెగబడ్డారు. ఫలితంగా చరిత్రలోనే ఎప్పుడూలేని విధంగా ఫలితాల రోజు నష్టాన్ని సెన్సెక్స్ చవిచూసింది. కోవిడ్ లాక్‌డౌన్ ప్రకటించిన 2020 మార్చి 23న సెన్సెక్స్ 3,935 పాయింట్ల భారీ నష్టమే ఇప్పటివరకు అత్యధికంగా రికార్డు కలిగింది. ఈ ఎన్నికల ఫలితాల సందర్భంగా బిజెపి ప్రభుత్వం అధికారానికి రాదని తెలిసి అంతకు మించి పతనమైంది. ఎఫ్ఎంసిజి మినహా అన్ని రంగాల షేర్లు పడిపోయాయి. డాలర్‌తో పోలిస్తే రూ.37 పైసలు క్షీణించి 87.51 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 75డాలర్ల వద్ద ట్రేడ్ అయ్యింది. సూచీల నష్టాల నేపథ్యంలో పెట్టుబడిదారులు సంపదగా పరిగణించి బిఎస్‌సిలోని నమోదిత సంస్థల మొత్తం మార్కెట్ విలువ మంగళవారం ఒక్క రోజే (ఎన్నికల ఫలితాల తేదీ జూన్ 4వ తేదీన) 31.07లక్షల కోట్ల డాలర్లు తగ్గి 394.83 లక్షల కోట్లకు పరిమితమైనది. ఎన్నికల ఫలితాల రోజు రూ.20 లక్షల కోట్ల దిగువకు రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లకు భారీగా అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. ఫలితంగా ఇంట్రాడేలో 10 శాతం కుప్పకూలిన షేర్లు 2719.15 వద్ద పడిపోయింది. చివరకు 7.53 శాతం నష్టంతో 2793.60 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.1.54లక్షల కోట్లు తగ్గి రూ.18.90లక్షల కోట్లకు చేరింది.

**పబ్లిక్ సెక్టార్ యూనిట్ల షేర్లు విలవిల**

ప్రభుత్వరంగ సంస్థల పబ్లిక్ సెక్టార్ యూనిట్ల షేర్లు కూడా నష్టాలలో విలవిలలాడాయి. ఆర్ఇసి 24.07 శాతం, పిఎఫ్‌సి 21.62 శాతం, కంటైనర్ కార్పొరేషన్ 19.43 శాతం, భారత్ ఎలాక్ట్రానిక్స్ 19.21శాతం, ఓఎన్‌జిసి 16.23 శాతం, కోల్ ఇండియా 13.54 శాతం, ఎన్‌టిపిసి 14.52 శాతం, పవర్ గ్రిడ్ 11.98 శాతం పతనమై పబ్లిక్ రంగ సంస్థలు నష్టాల్లో కూరుకుపోయాయి. ప్రభుత్వరంగ బ్యాంకుల షేర్లు కూడా తామేమి గొప్ప కాదని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



17.65శాతం, బిఓబి 15.74 శాతం, పిఎన్‌బి 15.17 శాతం, కెనరా బ్యాంక్ 13.45 శాతం, ఎస్‌బిఐ 13.37 శాతం, బ్యాంక్ నిఫ్టీ 4051.35 తగ్గి 46928.60 వద్ద నష్టాలతో ముగిసింది. బిజెపి ఒంటరిగా అధికారానికి రావడంలేదని తెలిసి ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంకులు ఇతరత్ర సంస్థలు నష్టపోగా, మరో వైపు ఎన్నికల ఫలితాల ప్రభావం ఔటర్‌రింగు రోడ్డుపై ప్రయాణించే వాహనాలకు భారీగా ఇప్పుడు చెల్లిస్తున్న టోల్ గేట్ దారులపై 5 శాతం పెంచి 2024 సంవత్సరానికి పెంచుతున్నట్లు ఐఆర్‌బి ఇన్‌ఫ్రా లిమిటెడ్ కంపెనీ ప్రకటించింది. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఓఆర్‌ఆర్‌ను ఐఆర్‌బి సంస్థ లీజుకు తీసుకుని ఈ విధంగా ప్రతి ఏటా 5 శాతం చొప్పున పెంచుతూ ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రయాణించే వాహనాదారులకు భారీ నష్టం కలిగించే ప్రకటన చేసింది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా పసి పిల్లలు, పెద్దలు నిత్యం తాగే పాల ధరలను ప్రముఖ డైరీ సంస్థ గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ అమూల్ ధరలను విపరీతంగా పెంచుతూ వినియోగదారులపై లీటర్‌కు రూ.2లు పెంచారు. ప్రజలపై ధరల భారం మోపారు. 2023 చివరలో అమూల్ పాల ధరలను పెంచారు. ఎన్నికల ఫలితాలను బట్టి జూన్ నెల నుండి అమలయ్యే విధంగా పాల పాకెట్ ధరలు రూ.54 నుండి రూ.56లకు పెంచారు. అమూల్ గోల్డ్ ధర రూ.66లకు పెంచి వినియోగదారులపై ధరల భారం మోపి మరింత ఆర్థికంగా నష్టంచేసే ప్రయత్నం యజమాన్యాలు ప్రకటించాయి. మదర్ డెయిరీ కూడా పాల ధరలను పెంచి తానేమీ తక్కువ కాదని ప్రకటించింది. ఎన్నికల ఫలితాల సందర్భంగా దేశ ప్రజలకు ఇచ్చిన కానుక వాహనాల తయారిదారి కంపెనీలు ధరలను పెంచారు. కారు, జీపు,వ్యాను, ఎల్‌ఎంబి, ఎస్‌యుబి రూ.2.34 లక్షలు, ఎల్‌సియు మినీ బస్సు 3.77, కెఎంబి ఎక్సెల్ బస్ 6.69, ఎక్సెల్ వాణిజ్య వాహనాలు 9.63 భారీ నిర్మాణ యంత్రాలు ఎర్త్ మువీస్ 12.40 ఇలా అనేక వాహనాల రేట్లను పెంచటం జరిగింది. దీని భారం మధ్య తరగతి ప్రజలపై ఎన్నికల ఫలితాల బహుమతిగా భావించాలా?

**ఓడేది ప్రజలే:** ఎన్నికల ఫలితాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయంలో వాస్తు మార్పులు మొదలుపెట్టి సిఎం రాకపోకల గేట్లు మార్చి, అదే విధంగా తన చాంబర్‌ను 9వ అంతస్తుకు మార్చుకున్నాడు. ప్రజల చేత ఎన్నికైన ప్రభువులే తమ అదృష్టం మరింత బాగుండాలని వాస్తు దోషాలను సరిచేసుకుంటున్నారు కానీ ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ఏ వాస్తు లేదు. అందుకే అధికారానికి ఎవరొచ్చినా ఓడేది ప్రజలే. దేశంలో, రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు, కోట్లాది డబ్బులు కలిగిన పార్టీలు, బూర్జువా పార్టీలు ఎన్నికల్లో గెలవాలంటే డబ్బు, కులం, మతాన్ని ఉపయోగించుకుని అధికారంలోకి రావటానికే ఈ ఎన్నికలు ఉపయోగపడుతున్నాయి. ఎన్నికలకు, పార్టీలకు వాటి విధానాలలో ఎవరు గెలిచినా ఓడేది ప్రజలే.

ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# జీవరాశి మనుగడకు సముద్రాల సంరక్షణే మార్గం



సుమారు మూడున్నర (3.5) మిలియన్ల సంవత్సరాల క్రితం మహాసముద్రాలు ఏర్పడి, ఈ భూమి మీద డెభై (70%) శాతం భూభాగం ఆక్రమించి , సమస్త జీవరాశి మనుగడకు దోహదం చేస్తూ, పరిణామ క్రమంలో, అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్నాయి అనుటలో అతిశయోక్తి లేదు. అయితే గత రెండు వందల సంవత్సరాలుగా అనేక విధాలుగా మానవుడు అభివృద్ధి చెందుతూ, అగ్రగామిగా నిలవాలనే తపనతో, పారిశ్రామీకరణ, పట్టణీకరణ పరుగుపందెంలో 'పొల్యూషన్' వెదజల్లుతూ, ఈ విషకోరల్లోకి ప్రపంచ ప్రజలనేకాక, సప్త సముద్రాలను(శాస్త్రీయంగా ఐదు మహా సముద్రాలు) బంధించి, చివరికి తానే 'త్యజించే' స్థాయికి చేరుకుంటున్నాడు. ఈ ఆపద నుంచి బయటపడేందుకు 1992లో బ్రెజిల్ లో 'రియా డి జనిరో'లో జరిగిన 'ధరిత్రి సదస్సు'లో మొదటిసారి 'కెనడా' దేశం ప్రపంచ సముద్ర దినోత్సవం జరపాలని, వీటి రక్షణకై అన్ని దేశాలు దిశా నిర్దేశనం చేసుకోవాలి అని కోరింది. అయితే 2004లో వచ్చిన'సునామీ'తో ప్రపంచ దేశాలు కళ్ళు తెరిచి, 2008 నుండి జూన్ ఎనిమిదవ తేదీన ఐక్యరాజ్య సమితి సభ్యత్వ దేశాలు అన్ని ప్రపంచ సముద్ర దినోత్సవం జరుపుతూ, సముద్ర రక్షణకై చర్యలు తీసుకోవాలని కంకణం కట్టుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాల' సాధనకు (యస్.డి.జీ.లు)అడుగులు వేస్తున్నారు.ఈ 2024 ప్రపంచ సముద్ర దినోత్సవం ను 'కేటలైజింగ్ ఏక్షన్ ఫర్ అవర్ ఓషన్ అండ క్లైమేట్' అనే థీమ్ తో నిర్వహిస్తున్నారు. ఈ భూమి మీద నివసిస్తున్న జీవరాశికి యాభై (50%) శాతం పైబడి 'ఆక్సిజన్' సముద్రాలు సమకూరుస్తున్నాయి. ముప్పై (30%) శాతం 'కార్బన్ డై ఆక్సైడ్ 'తమలో ఇముడ్చుకుంటున్నాయి. ప్రోటీన్ ఉత్పత్తికి మూలాధారం. 2030 నాటికి సముద్ర ఆధార పరిశ్రమలపై నలభైమిలియన్ల (40) జనాభా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతారు అని అంచనా. ఈ నీలి గ్రహం మీద ఉన్న జీవరాశి కి ఆరోగ్యం, మంచి వాతావరణం సమకూరుస్తున్నా యి.మనకు సముద్రాలకు అవినాభావ సంబంధం ఉంది అని, భూమికి సముద్రాలు ఊపిరితిత్తులు వలే పనిచేస్తున్నాయి అని గ్రహించాలి. మనకు ఆహారం, ఔషధాలు వీటి ద్వారా లభ్యమవుతున్నాయి. ప్రపంచ వాతావరణాన్ని నియంత్రణ చేస్తున్నాయి. ఉష్ణోగ్రతలను క్రమబద్ధీకరణ చేస్తున్నాయి. వర్షపాతం సమకూర్చుతున్నాయి. సూర్యుని నుండి వచ్చే వేడిని గ్రహించి, సమతౌల్య వాతావరణమనకు అందిస్తున్నాయి..పర్యాటక శోభ సంతరించుకున్నాయి. జనాకర్షణ పొందుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా వ్యాపార ఎగుమతులు, దిగుమతులు సుమారు తొంభై (90%) శాతం సముద్రాలు ద్వారా జరుగుతుంది. ఈ సముద్రాలు ప్రపంచ మానవాళికి 'పెద్ద ఆర్థిక వనరు'. పోర్టులు జాతి ఆర్థిక సంపదకు నిలయాలుగా వర్ధిల్లుతున్నాయి. రవాణా మార్గాలకు నెలవుగా సముద్రాలు అనాదిగా కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మహాసముద్రాలలోఒక మిలియన్ రకాల సముద్ర జీవులు ఉన్నాయి అని అంచనా. వివిధ అగ్నిపర్వతాలు ఇమిడి ఉన్నాయి. చంద్రు డు నుండి చూడ గలిగే 'ఆస్ట్రేలియా గ్రేట్ బేరియర్ రీఫ్' సముద్రం లో ఉన్నది. సముద్రాల్లో లోతైన ప్రాంతం ' మారియానా ట్రంచ్' ..ఐదు మిలియన్ల చదరపు మైళ్ళు 'ఆర్కిటిక్' సముద్రం ఆవరించి ఉంది. .రెండు వంల మిలియన్ల (200) జనాభా ప్రపంచ వ్యాప్తంగా సముద్ర తీరప్రాంతంలో నివసిస్తున్నారు. 5.2ట్రిలియన్ల ప్లాస్టిక్ వ్యర్థాలు రోజూ సముద్రాల్లో పడవేయుట ద్వారా, పరిశ్రమలు నుంచి విడుదల చేసే అపాయకరమైన మురుగు నీరు, వ్యర్థాలు వలన సముద్రాలు కలుషితం అవుతున్నాయి. మనకు ప్రమాదాలు తెస్తున్నాయి. సముద్ర తీరం ఆక్రమణకు గురవుట, వివిధ నిర్మాణాలు, పరీక్షలు నిర్వహించుట ద్వారా తరచూ సూనామీలు, భయంకరమైన తుఫాన్ లతో తల్లడిల్లే పరిస్థితి వస్తుంది. ప్లాస్టిక్ వ్యర్థాలు వలన ప్రతీ సంవత్సరం ఒక మిలియన్ (1)పది లక్షల సము ద్ర జీవరాశులు మృత్యువాత పడుతున్నాయి అని ప్రపంచ సముద్ర శాస్త్ర నిపుణులు అంటున్నారు. మనకు, సమస్త జీవరాశికి ఆహారం, ఆక్సిజన్, నీరు సమకూరుస్తున్న సముద్రాలను కాలు ష్యం నుండి కాపాడే బాధ్యత మన అందరిపైనా ఉంది. వ్యర్థాలు, మురుగు నీరు సముద్రంలోకి వేయరాదు. సముద్ర తీరం/ఒడ్డును, మడ అడవులు, బీచ్ లను, సముద్ర సంపద, మత్స్య సంపద కాపాడుకోవడానికి అన్ని దేశాల ప్రజలు ముందడుగు వేయాలి. సముద్రాలను రక్షించుకునే క్రమంలో ప్రపంచ దేశాలు తమ విధానాలను మార్చుకోవాలి. 'యు.యన్.సి.ఇ.డి' వారి నియమ నిబంధనలుపాటించాలి.జీవ వైవిధ్యం సముద్ర రక్షణ మీ దే ఆధారపడి ఉంది అని గ్రహించి, సముద్ర పరిరక్షణ, పరిజ్ఞానం మనంఅందరం పెంపొందించుకుంటూ, ఇంకా నేటికీ అంతుబట్టని అనేక సము ద్ర రహస్యాలు కనుగొని, భవిష్యత్తు తరాలకు అందించటానికి మనమంతా ప్రయత్నం చేయుటయేఈ 'ప్రపంచ సముద్ర దినోత్సవ' పరమార్థం.

రచయిత: ఐ.ప్రసాదరావు,
9948272919

# మెదడు కణితి సమస్య పిల్లల్లో అధికం

(08 జూన్ 'ప్రపంచ మెదడు కణితి దినం' సందర్భంగా)

'జర్మన్ మెదడు కణితి సంఘం' ప్రేరణతో 08 జూన్ 2000న ప్రారంభమైన ప్రతి ఏటా 'ప్రపంచ మెదడు కణితి దినం (వరల్ బ్రేయిన్ ట్యూమర్ డే)' నిర్వహించబడుతున్నది. మెదడు కణితి రోగులకు అవగాహన కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు సంఘీభావాన్ని ప్రకటించాల్సిన చక్కని సందర్భమిది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు 500లకు పైగా ప్రజలకు మెదడు కణితి సంబంధ కొత్త కేసులు బయట పడుతున్నాయి. పిల్లల్లో, ముఖ్యంగా బాలికల్లో మెదడు కణితి, కేంద్ర నాడీమండల కణితి సమస్యలు అధికంగా (పిల్లల కాన్సర్‌లో 26 శాతం) కనిపిస్తున్నాయి. మెదడు కణితి ముదిరి ప్రాణాంతక బ్రేయిన్ కాన్సర్‌గా కూడా మారవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**భారత్‌లో మెదడు కణితి సమస్య:** భారత్‌లో కూడా మెదడు కణితి కేసులు (లక్షలో 10మందికి) అధికంగా బయట పడుతున్నాయి. భారత జాతీయ కాన్సర్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మెదడు కణితి సమస్య నిర్మూలన, నిర్ధారణ పరీక్షల నిర్వహణ, తొలి దశలో గుర్తించడం, నిర్ధారణానంతర వైద్యం లాంటి అంశాల్లో దృష్టి కేంద్రీకరించడం జరుగుతున్నది. శరీరంలో ఏదైన ప్రదేశంలో ప్రయోజనం లేని కణజాలం అపరిమితంగా, నియంత్రించలేకుండా పెరగడాన్ని కాన్సర్ లేదా కణితి లేదా ట్యూమర్ అంటాం. మెదడులో కణజాలం అసాధారణంగా, అపరిమితంగా పెరగడాన్ని 'బ్రేయిన్ ట్యూమర్'గా పిలుస్తారు. మెదడు కణితుల్లో 'మాలిగ్నెంట్' మరియు 'బెనైన్' అనబడే రెండు రకాలు ఉంటాయి.

**రోగ కారణాలు/చికిత్సలు:** మెదడు కణితి సమస్య ఏ వయస్సు వారికైనా రావచ్చు. కణితి పరిమాణం, రకం, సోకిన భాగాన్ని బట్టి వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నాయి. బాలల్లో మెదుల్లోబ్లాస్టోమా, గ్లియోమా, ఆస్ట్రోసై టోమ, బ్రేయిన్ స్టెమ్ గ్లియోమా అనబడే మెదడు కణితి రకాలు కనిపిస్తాయి. అధిక ఎక్స్ రే కిరణాలు సోకడం, ప్రమాదకర రసాయనాల ప్రభావం, కుటుంబ చరిత్రలు కూడా మెదడు కణితి సమస్యకు కారణం కావచ్చు. దీర్ఘకాలం సెల్ ఫోన్ రేడియేషన్‌కు లోలైన వారికి కూడా మెదడు కణితి సమస్య రావచ్చు. మెదడు కణితి నిర్ధారణకు సిటి స్కాన్, యంఆర్ఐ పరీక్షలు చేస్తారు. మెదడు కణితి చికిత్సలో సర్జరీ, రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ, స్టీరాయిడ్స్, ఆంటీసీజుర్ మెడికేషన్, వెంట్రిక్యులార్ పెరిటోనియల్ షంట్, వీటిలో కొన్నింటిని కలిపి కూడా ఏకకాలంలో వాడవచ్చు. తొలి దశలో గుర్తించినపుడు సరైన వైద్యంతో నయం అవుతుందని గమనించాలి.

**రోగ లక్షణాలు:** మెదడు కణితి రోగ లక్షణాల్లో తల నొప్పి, దృష్టి సమస్య, వికారం, వాంతులు, మానసిక మార్పులు, నడకమాటస్పర్శ లోపం, తల తిప్పడం, మూర్ఛ పోవడం లాంటివి కనిపిస్తాయి. మెదడు కణితి సమస్యతో బాధపడే రోగులకు మానసిక ప్రశాంత కలిగించేలా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలి. చరవాణి వాడకాన్ని తగ్గించడం, రేడియేషన్, రసాయనాలు, సెల్ టవర్లకు దూరంగా ఉండడం మంచిది.

–డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
కాలమిస్ట్ - కీర్తి పురస్కార గ్రహీత,949700037

# తక్షణ చర్యలకు అన్ని శాఖలు అప్రమత్తం

రాష్ట్రంలో వర్షాలపై సి.ఎస్.శాంతికుమారి సమీక్ష

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆకస్మిక కుండపోత వర్షాలు కురిస్తే తక్షణం చర్యలు చేపట్టేందుకు అన్ని శాఖల యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో విపత్తుల నివారణతో పాటు సమస్యల పరిష్కారానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆమే ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని 134 నీరు నిలిచే ప్రాంతాలలో జిహెచ్‌ఎంసి, జలమండలి, పోలీస్, విద్యుత్ తదితర శాఖల అధికారులు కమిటీగా ఏర్పడి, నీరు నిలిచే ప్రాంతాలను తనిఖీ చేసి, చేపట్టాల్సిన చర్యలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో వర్షాలతో ఏర్పడే సమస్యల పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి డిజిపి రవి గుప్తా, విపత్తుల నిర్వహణ, ఫైర్ సర్వీసుల శాఖ డి.జి. నాగి రెడ్డి, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, జలమండలి ఎం.డి. సుదర్శన్ రెడ్డి, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు గ్రేటర్ హైదరాబాద్‌లో ఆకస్మికంగా కుండపోత వర్షం కురిస్తే సంభవించే ఇబ్బందులను నివారించడం, వరదనీరు తొలగింపునకు తక్షణం చేపట్టాల్సిన చర్యలతో పాటు శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఒక్కసారిగా కురిసే భారీ వర్షాలతో గ్రేటర్ హైదరాబాద్ నగరవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటిని నివారించడం, పూర్తిగా సమస్యను పరిష్కరించడానికి, తక్షణమే చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులను శాంతి కుమారి ఆదేశించారు.

**వెదర్ ఫోర్‌కాస్ట్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాలి..**

వెదర్ ఫోర్ కాస్ట్ సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులకు, పౌర సమాజాల వాట్సాప్ గ్రూపులకు పంపించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలకు సంబంధించిన సమాచారాన్ని విస్తృత స్థాయిలో ప్రజలకందించేదుకు తగిన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు శాంతి కుమారి సూచించారు. దీనివల్ల వర్షం కురిసే సమయానుకులంగా ప్రజలు జాగ్రత్తలు తీసుకునేందుకు అస్కారం ఉంటుందన్నారు. వరదల సమాచారాన్ని కూడా ప్రజలకు అందించేందుకు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు.

**డిజాస్టర్ రెస్పాన్స్ విభాగం పటిష్టానికి చర్యలు సూచించాలి..**

జిహెచ్‌ఎంసి పరిధిలోని డిజాస్టర్ రెస్పాన్స్ విభాగాన్ని మరింత పటిష్టపరిచేందుకు చేపట్టాల్సిన చర్యలను సూచించాలని శాంతి కుమారి కోరారు. నగరంలో ప్రధానంగా సైబరాబాద్ పరిధిలోని రద్దీ ప్రాంతాలలో రహదారులపై వాహనాలు బ్రేక్‌డౌన్ అయితే, వాటిని వెంటనే తొలగించడానికి అదనపు క్రేన్‌లను అందించాలని జిహెచ్‌ఎంసి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో ఆకస్మిక వర్షాలతో వరదనీటితో ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తక్షణమే స్పందించడానికి జిహెచ్‌ఎంసి, జలమండలి, ఎస్‌పిడిసిఎల్, పోలీస్‌లకు చెందిన 630 మాన్సూన్ సహాయక బృందాలు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉన్నాయని మున్సిపాల్ శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్ చెప్పారు. నగరంలో నీటిని నిలువ చేసేందుకు పలు ప్రాంతాలలో భారీ ప్రమాణం కలిగిన నీటి నిల్వ ట్యాంకులను నిర్మిస్తున్నామని, వీటిలో ఇప్పటికే మూడు ట్యాంకుల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయని ప్రధాన కార్యదర్శికి తెలిపారు.



## విద్యార్థుల నమోదే లక్ష్యం



**ప్రజాపక్షం/కోదాడ :** విద్యార్థుల నమోదే లక్ష్యంగా బడిబాటలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని సూర్యాపేట జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు.శుక్రవారం పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో బడిబాట కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీఈవో అశోక్ ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థుల నమోదు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అమలయ్యే సంక్షేమ పథకాలను తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.రోజువారీగా విద్యార్థుల నమోదు వివరాలను మండల విద్యాధికారి ద్వారా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపాలన్నారు.బడిబాటలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మఆదర్శ కమిటీలు బడిబాట నమోదులో సహకారం అందించాలన్నారు.పాఠశాలలు పున ప్రారంభమయ్యే నాటికి అమ్మ ఆదర్శ కమిటీల పనులు పూర్తి చేయాలన్నారు.పాఠ్య పుస్తకాలు,విద్యార్థుల దుస్తులు పంపిణికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయనీలు భానుమతి,కళావతి పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడియాక్టు



**ప్రజాపక్షం/నూతనకల్ (మద్దిరాల) :** నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడియాక్టు కేసు నమోదు చేస్తామని తుంగతుర్తి సిఐ శ్రీనివాస్ నాయక్ అన్నారు. శుక్రవారం మద్దిరాల మండల కేంద్రంలోని అన్నదాత ఫెర్టిలైజర్ దుకాణంలో ప్రత్యేక బృందంతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ దుకాణంలో నకిలీ కలుపు మందు కొనుగోలు చేసి మోసపోయానంటూ బాధితులు రైతు కన్స్యూమర్ కమిషన్‌ను ఆశ్రయించారని గుర్తు చేశారు. ఇటీవల నియోజకవర్గంలో అర్వపల్లి, తిరుమలగిరి మండలాల్లో నకిలీ విత్తనాలు, నిషేధిత కలుపు మందును స్వాదీనం చేసుకోని పలువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే ఆదేశాలతో నకిలీ విత్తనాలను నివారించేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్, వ్యవసాయ శాఖ, టాస్క్‌ఫోర్స్‌తో పాటు ప్రత్యేక బృందం సభ్యులు పాల్గొన్నారు.

## మల్లు రవి సారథ్యంలో అభివృద్ధి చేస్తా



**ప్రజాపక్షం / వడ్డేపల్లి :** పార్లమెంట్ సభ్యులు మల్లు రవి సారథ్యంలో అలంపూర్ నియోజక వర్గాన్ని అన్నీ విధాల అభివృద్ధి చేస్తానని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి సెక్రెటరీ ఎస్.ఏ.సంపత్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం వడ్డేపల్లి మండలం శాంతినగర్‌లో నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి గెలుపు సందర్బంగా కాంగ్రెస్ శ్రేనులతో కలసి ఆయన విజయోత్సవ ర్యాలీని అమరవీరుల స్థూపం దగ్గర నుండి అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టారు. అనంతరం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి అలంపూర్ నియోజకవర్గపు ప్రజలు మెజార్టీ ఇచ్చారని అందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు 2 లక్షల రూపాయలు ఋణమాఫీ అయ్యేలోపు మల్లమ్మ కుంట రిజర్వాయిర్‌పై సి.ఎం.రేవంత్ రెడ్డి సహకారంతో జిఓ తెస్తాను,వంద పడకల ఆసుపత్రిని ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తాను అన్నారు.అలాగే మినీ బస్సు డిపో కోసం ప్రయత్నం చేస్తాను ఇందిరమ్మ కమిటీల ద్వారా గ్రామాల్లో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వందలాది మంది కాంగ్రెస్ శ్రేనులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాల కొరత తీర్చాలి




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** రైతులకు ఎదురవుతున్న విత్తనాల కొరతను తీర్చి వానకాలపు పంట సహాయము వెంటనే విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శుక్రవారం సుందరయ్య భవన్ భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాల మీద ప్రభుత్వ నిగ ఉండాలని కోరారు. ఎన్నికల కోడ్ ముగిసినది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్స్ వెంటనే అర్హత కలిగిన వారందరికీ మంజూరు చేసి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహా, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, ఎదునూరి మల్లేశం, అన్నంపట్ల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** బాల సదన్‌లో చేరేందుకు 6 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల గల అనాథ, పాక్షిక అనాథ, నిరుపేద, తల్లిదండ్రులు నిర్లక్ష్యానికి గురైన, బాల కార్మికులు, బాల్య వివాహాలు, వేధింపులతో బాధపడుతున్న బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ, మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ అధికారి వి వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఆదాయ ధృవీకరణ (అనాథలకు అవసరం లేదు), కులం (అనాథ బాలికలకు అవసరం లేదు), ఆదాయ ధృవీకరణ (అనాథ బాలికలకు అవసరం లేదు), తల్లిదండ్రుల మరణ ధృవీకరణ, బోనఫైడ్, ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం 7901690381, 7901690382ను సంప్రదించాలని కోరారు.

## అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్



**ప్రజాపక్షం/తిరుమలగిరి :** తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఐదు సంవత్సరాల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తుంగతుర్తి నియోజకవర్గంలో ఎందరో హేమాహేమిలు పోటీ చేసి గెలిచారే తప్పా వారికి తనకు వచ్చినంద మెజార్టీ ఎవ్వరికి రాలేదన్నారు. అంతటి భారీ మెజార్టీ ఇచ్చిన నియోజకవర్గ ప్రజలక రుణాన్ని అభివృద్ధి చేసి తీర్చుకుంటానని చెప్పారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డికి 70వేల మెజార్టీ ఇచ్చి మరో మారు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలిచారన్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్యంతో పాటు అన్ని గ్రామాలకు రోడ్లు వేయిస్తానని చెప్పారు. నియోజకవర్గంలో తిరుమలగిరి, తొండ, మాలిపురం, తాటిపాముల, అనంతారం, నందాపురం గ్రామాలకు శ్రీరామ్ సాగర్ జలాలను రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించి తాగు, సాగునీరు రప్పించేందుకు కృషి చేస్తానన్నారు. తిరుమలగిరి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసి త్వరలో ప్రారంభిస్తామన్నారు. అభివృద్ధిలో వెనుకబడిన నియోజకవర్గాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో మరింత నిధులు తీసుకవచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూర్యరాములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, చంద్రశేఖర్, రామోజీ, అవిల మల్లు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడిబాట పట్టాలి

విద్యార్థుల ప్రతిభపై వీడియోలు రూపొందించండి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున విద్యార్థులను చేర్పించాలని, బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పద్ధతి ప్రకారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బడిబాట కార్యక్రమం నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బడీడు పిల్లలను గుర్తించి వారి వివరాలు సేకరించాలని పేర్కొన్నారు. వారు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా కృషి చేయాలని తెలిపారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో 1 నుంచి ఐదో తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతోనూ సమావేశం నిర్వహించాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుకుని అప్‌గ్రేడ్ అవుతున్న ఐదు నుంచి ఆరు సంవత్సరాలు ఉన్న చిన్నారులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతమైతే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ, విద్యాబోధన, ఆటపాటలు, ప్రత్యేక కార్యక్రమాలు, విహార యాత్రలపై షార్ట్ వీడియోలు 2, 3 రోజుల్లో రూపొందించాలని ఆదేశించారు. వాటిని అధికారులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు పంపడంతో పాటు వివిధ గ్రూపుల్లో పెద్ద ఎత్తున షేర్ చేయాలని సూచించారు. దీనిపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ షెడ్డు, టాయిలెట్స్ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని, ఈ మేరకు ఈజీఎస్ ద్వారా నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ నెల 10వ తేదీ వరకు పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు యూనిఫామ్స్ విద్యాశాఖ అధికారులు సిద్ధం చేసి ఉంచాలని సూచించారు. జులైలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షూస్ అందించే ఏర్పాట్లు చేస్తానని వెల్లడించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సైతం మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతిభ గల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు, సిఈవో శ్రీనివాస్, డిపివో రవీందర్, తదితరులున్నారు.

## బంగారు గొలుసు దొంగల అరెస్టు

అప్రమత్తంగా ఉంటే దొంగతనాలు నివారించవచ్చు

డిసిపి రాజేష్ చంద్ర




**ప్రజాపక్షం/భువనగిరి :** ఒంటరి మహిళల మెడలో నుండి బంగారు ఆభరణాలు లాక్కొని పారిపోతూ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి ఆరు తులాల బంగారం, ఒక ద్విచక్ర వాహనం స్వాదీనం చేసుకున్నట్లు రాచకొండ కమిషనరేట్ భువనగిరి జోన్ డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు. డీసీపీ కార్యాలయంలో మీడియా ముందు నిందితులను ప్రవేశపెట్టిన అనంతరం డిసిపి రాజేష్ చంద్ర మాట్లాడుతూ ఇటీవల నుండి బంగారు ఆభరణాలను పాల్పడుతున్న సంఘటనలపై ప్రత్యేక దృష్టి సాధించినట్లుగా తెలియజేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు బృందాలుగా ఏర్పడి దొంగతనాలు నివారించేందుకు గస్తీ నిర్వహిస్తుండగా గుండాల గ్రామం గంగాపురం క్రాస్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వారు హైదరాబాదుకు చెందిన నల్ల శ్రీకాంత్ నల్ల ప్రశాంత్ లు చైన్ స్నాచర్ లుగా గుర్తించి నట్లుగా, వారి నుండి ఆరు తులాల బంగారం, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. ఇరువురు దొంగిలించిన ఒక ద్విచక్ర వాహనం నెంబర్ ప్లేట్ మార్చి చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్నట్లుగా విచారణలో తేలిందన్నారు. చైన్స్ నేచర్లను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ ప్రశాంత్ సైదులు వినోద్ కుమార్ లకు డిసిపి రమేష్ చంద్ర రివార్డులను అందజేశారు.

ఒంటరిగా మహిళలు బయటకు వెళ్తున్నపుడు బంగారు ఆభరణాలను ధరించవద్దని ఒకవేళ ధరించిన అవి కనబడకుండా జాగ్రత్త పడాలని డీసీపీ రమేష్ చంద్ర సూచించారు. రాత్రి వేళల్లో తలుపులు తెరిచి ఉంచొద్దని, ఇంటికి తాళం వేసి ప్రయాణాలు చేపడుతున్నప్పుడు పక్క వారికి, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇండ్ల వద్ద ఒకటి లేదా రెండు సీసీ కెమెరాలను తక్కువ బడ్జెట్‌లో ఏర్పాటు చేసుకొని తమ ఇంటిలో దొంగలు పడకుండా నివారించుకోవచ్చు అన్నారు. ఈ మీడియా సమావేశంలో అడిషనల్ డీసీపీ రమేష్ కుమార్, యాదాద్రి డివిజన్ ఏసిపి ఎం.కొండల రావు, యాదగిరిగుట్ట రూరల్ సిఐ డీ.యాకన్న, గుండాల ఎస్సై, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు

ఎస్‌పి చందనాదీప్తి



**ప్రజాపక్షం/నల్లగొండ :** ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం,వరంగల్ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు ఎంతటివారైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్‌పి చందనా దీప్తి హెచ్చరించారు. ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ కేంద్రం అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఎస్‌పి మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు పటిష్టమైన భద్రత, భారీ బందోబస్తు మధ్యన కొనసాగుతుందని అన్నారు. కౌంటింగ్ జరిగే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కౌంటింగ్ కూడా తుది దశకు చేరిందని ఫలితాల అనంతరం గెలిచినవారు, ఓడినవారు ఎలాంటి ర్యాలీలు నిర్వహించరాదని, నిర్వహించాల్సి వస్తే తప్పనిసరిగా పోలీసు శాఖ నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆర్.పి ఆక్ట్ ప్రకారం బాధ్యులైనవారు భవిష్యత్తులో కనీసం పోలింగ్ ఏజెంట్లుగా అనర్హులవుతారన్నారు. మీడియా సమావేశంలో డిఎస్‌పి శివరామరెడ్డి, టుటౌన్ సిఐ డానియేల్ ఉన్నారు.

## ప్రైవేట్ బిల్‌రీడర్ విద్యుత్ చౌర్యం

మూడు పండి మిల్లులు, కారం మిల్లు, రెండు గ్రైండర్లు, వెల్టింగ్ మిషన్

ఇన్ని ఉన్నా నెలకు కేవలం 46 యూనిట్లే

**ప్రజాపక్షం/చింతలపాలెం :** సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో ప్రైవేట్ బిల్ రీడర్‌గా పని చేస్తున్నా మస్తాన్ తన చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నాడు. విద్యుత్ శాఖలో తాను పని చేస్తున్నానని.. తనకు తిరిగు లేదంటూ ప్రవర్తిస్తున్నాడు. మస్తాన్‌నా.. మజాక అనే రీతిలో వ్యవహరించడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇతర ఇండ్లలో నెల నెలా బిల్ రీడింగ్ తీసే ఇతను తన స్వంత ఇంట్లోనే విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నాడు. తమ ఇంట్లో మూడు పిండి మిల్లులు, ఒక కారం మిల్లు, రెండు పిండిరుబ్బే గ్రైండర్లుతో పాటు వెల్టింగ్ మిషన్ ఉన్నా కేవలం నెలకు 46 యూనిట్ల కరెంటునే వాడడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ విషయమై స్థానిక ప్రజలు సంబంధిత విద్యుత్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపానపోలేదు. దీనిపై ప్రజాపక్షం ప్రత్యేక కథనం.

చింతలపాలెం మండల కేంద్రంలో షెక్ మస్తాన్ అనే వ్యక్తి గత పది సంవత్సరాలుగా మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో ప్రైవేట్ బిల్‌రీడర్‌గా పని చేస్తున్నాడు. మీటర్‌లో ఉన్న రీడింగ్ కన్నా తక్కువ కోడుతూ ఇంటి యజమానుల వద్ద తన చేతివాటాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నాడు. ఇతనిపై గతంలో కూడా అనేక ఆరోపణలు రాగా అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపానపోలేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత తెల్లరేషన్ కార్డులు ఉన్న వారు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తుంది. దీనిని సాకుగా చేసుకోని మస్తాన్ తన స్వంత ఇంట్లో కారం మిల్లుతో పాటు రెండు పిండి మిల్లులు, మరో రెండు గ్రైండర్లు, వెల్టింగ్ మిషన్ ద్వారా వ్యాపారం సాగిస్తున్నాడు. ఇతగాడు తాను చేస్తున్న వ్యాపార సంస్థకు, ఇంటికి మొత్తం మూడు మీటర్లతో విద్యుత్‌ను వాడుతున్నాడు. ఇతగాడు ఇన్ని వాడుతున్నా మూడు మీటర్లలో ఒకదానికి కేవలం నెలకు 46 యూనిట్ల విద్యుత్‌ను మాత్రమే వాడుతున్నట్లు బిల్లులు రాగా మరోదానికి 86 యూనిట్లు, ఇంకో దానికి 74 యూనిట్లు బిల్లు మాత్రమే రావడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇదే విషయమై ఆయనను మండల కేంద్రంలోని పలువురు ప్రశ్నించగా సమాధానం మాత్రం లేదు. అతని ఇంటికి వెళ్లి చూస్తే ఫీజులు తీసివేసి రీడింగ్ తిరగకుండా మీటర్‌లో వైర్లు పెట్టినట్లు స్థానికులు గుర్తించారు. ఇదే విషయమై మండల విద్యుత్ ఏఈ హారిక, డిఈ వెంకటకృష్ణయ్యలకు ఆధారలతో కూడిన పోటోలను చూపి ఫిర్యాదు చేసిన ఫలితం లేదని ప్రజలు వాపోతున్నారు. మిల్లులను పెట్టి వ్యాపారం సాగిస్తున్న మస్తాన్ కమర్షియల్ మీటర్లు తీసుకోకుండా ఇలా విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతున్నారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ షేక్ చేస్తున్న షేక్ మస్తాన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## అధిక బిల్లుల ఫిర్యాదులపై ఎడిఇ విచారణ



అధిక విద్యుత్ బిల్లులు వచ్చాయన్న ఫిర్యాదులు అధికంగా రావడంతో విచారణ నిమిత్తం కోదాడ విద్యుత్ ఏడిఈ వెంకన్న శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయానికి రావడం జరిగింది.ఈ నెలలో విద్యుత్ బిల్లులు రాని 73 మీటర్లను మార్చి విద్యుత్‌శాఖ నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ మీటర్లు విద్యుత్ బిల్లు అమాంతం 250 నుంచి 400 యూనిట్లు వాడినట్లు రావడంతో ఒక్కొక్క వినియోగదారుడి పైన రూ.1500 నుండి 3500లకు పైగా విద్యుత్ బిల్లు రావడంతో 73 కుటుంబాలకు పెనుభారంగా మారింది. దీనిపై వినియోగదారులు ఫిర్యాదు ఇవ్వడంతో ఏడిఈ వెంకన్న విచారణ అనంతరం బిల్లురాని మీటర్లను మార్చడానికి స్టక్ అప్ కొట్టి రెండు నెలలు అవుతుంది కాబట్టి రెండు నెలలు యావరేజ్ తీసుకోవడం జరిగిందన్నారు. ఈ 73 మీటర్ల బిల్లులపై రివిజన్ చేపట్టి వినియోగదారులకు న్యాయం జరిగేలా చూస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని తెలియజేశారు. ఈ విచారణలో విద్యుత్ ఏఈ హారిక, లైన్‌మెన్ రమణారెడ్డి, అసిస్టెంట్ లైన్‌మెన్ నాగరాజు పాల్గొన్నారు.

**ప్రైవేట్ వ్యక్తిని తొలగించినాము – విద్యుత్ ఎడిఇ వెంకన్న**

షేక్ మస్తాన్ అనే ప్రైవేట్ వ్యక్తిని తక్షణమే విధుల నుండి తొలగించినామని అతనికి ఇక నుండి విద్యుత్‌శాఖ పనులకు ఎటువంటి సంబంధం లేదన్నారు. విద్యుత్ బిల్లుల రీడింగ్‌లను లైన్‌మెన్ రమణారెడ్డి, అసిస్టెంట్ లైన్‌మెన్ వెంకన్నలు చూసుకుంటారని ఏడిఈ వెంకన్న తెలిపారు. అధికంగా వచ్చిన బిల్లులన్నింటిని మరలా రీడింగ్ తీయన్నుట్లు ఆయన తెలిపారు.

## కడియం కావ్యకు సిపిఐ అభినందన



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించిన కడియం కావ్యకు సిపిఐ జనగామ జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హన్మకొండలోని సిపిఐ కార్యాలయానికి ఎంఎల్‌ఏ కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య రాగా వారికి పూలబోకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ సమస్యల్ని పార్లమెంట్‌లో వినిపించాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సమస్యలపై పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేస్తానని కడియం కావ్య అన్నారు. కావ్యకు అభినందనలుతెలిపినవారిలో సిపిఐజిల్లాసహాయకార్యదర్శి ఆది సాయన్న, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా నాయకులు, కావటి యాదగిరి, రాజ్‌కుమార్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నీటి మునిగి ఇద్దరు మృతి



ప్రజాపక్షం/దుబ్బాక: దుబ్బాక మండలంలో వేరు వేరు జరిగిన సంఘటనలో ఇద్దరు నీట మునిగి మృతి చెందినట్లు దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపారు. లచ్చపేట గ్రామానికి చెందిన చెట్ల నర్సయ్య (75) గురువారం లచ్చపేటదుబ్బాక పెద్ద చెరువు వద్ద కు కాలకృత్యాల (తీర్చుకోవడానికి) నిమిత్తం వెళ్లాడు. ప్రమాదవశాత్తు పెద్ద చెరువులో పడి ఉం డడానికి గమనించిన స్థానికులు, కుటుంభీ కులు నర్సయ్య చెరువులో నుండి బయటకు తీశారు. చికిత్స నిమిత్తం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కుటుంభీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన పెద్దమల్లయ్య(56) మేకలను, గొర్రెలను మేపుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. ఇదే క్రమంలో శుక్రవారం గ్రామంలోని సాక్ చెరువు వద్ద జీవాలను తీసుకవెళ్లి జీవాలను కడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు.



## బల్దియా వ్యాప్తంగా ‘ఫ్రై డే’ డ్రై డే



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: బల్దియా వ్యాప్తంగా 66వ డివిజన్‌లో శుక్రవారం ఫ్రైడే డ్రై డే సందర్భంగా దోమల నివారణ చర్యలు తీసుకోవడం జరిగిందని జిడబ్ల్యూఎంసి బయాలజిస్టు మాధవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 10 వారాలు దోమ లార్వాలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, మలేరియా ఫీల్డ్ వర్కర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇండ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించడంతో పాటు నీరు నిల్వ ఉన్న మురికి కుంటల్లో, ఓపెన్ ప్లాట్స్, నీరు నిల్వ ఉన్న గుంటల యందు, సుమారుఎ 360 ఆయిల్ బాల్స్‌ను వేయడంతో పాటు ఎంఎల్‌ఓ ఆయిల్, క్రోమోపాస్‌ను పిచికారి చేశామని బయాలజిస్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఇన్‌స్పెక్టర్లు బలభద్ర రవి, మధుకర్, హెల్త్ అసిస్టెంట్స్ రమేష్, ప్రకాష్, సంపత్, శ్యామ్, శివకుమార్, శ్రవణ్ కుమార్, మల్లేశం, శ్రీనివాస్, అజీ, పాశం రవి, మహమూద్, యుఎంఎస్ ఫీల్డ్ వర్కర్స్ పాల్గొన్నారు.

## మాదన్నపేట చెరువుకట్టపై కూలిన వృక్షం



ప్రజాపక్షం/ నర్సంపేట: నర్సంపేట మండలంలోని మాధన్నపేట చెరువు కట్టపై గురువారం రాత్రి వీచిన గాలివానకు భారీ వృక్షం నేలవాలింది. దీంతో మాదన్నపేట కట్టపై వెళ్లే వారికి రాకపోకలు బంద్ అయ్యాయి. అధికారులు, స్థానికులు గమనించి నేలకూలిన చెట్టును తొలగించారు. దీంతో రాకపోకలు ప్రారంభం కావడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పింది లేదంటే చుట్టు తిరిగి నర్సంపేటకు వచ్చి రావాల్సిన ఉండేదన్నారు.

## మంత్రి రాజనర్సింహ్మాకు కృతజ్ఞతలు



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: గెలిచిన 100 రోజుల్లోనే సుమారు రూ.500 కోట్ల నిదులతో అందోల్ అభివృద్ధికి శ్రీకారం చుట్టిన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు అందోల్ ప్రజలు కృతజ్ఞతలుతెలిపారు. అభివృద్ధి పనుల్లో బాగంగా 43 కోట్ల రూపాయలతో అందోల్ జోగిపేట మున్సిపల పరిధిలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు సహకరించారన్నారు. వైద్య కళాశాలలు, ఆసుపత్రుల ఏర్పాటుకు కృషి చేస్తున్న రాజ నర్సింహ్మకు అందోల్ నియోజకవర్గ ప్రజానీకం ధన్యావాదాలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో విలేకరి మృతి



ప్రజాపక్షం/కౌడిపల్లి: చెట్టును ఢీకొని విలేకరి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి శివారులోని బట్టెమ్మ గుడి సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. మృతుని కుటుంబీకుల కథనం ప్రకారం కొల్చారంకు చెందిన మంగలి మల్లేశం (34)తన బైక్ పై కౌడిపల్లికి సొంత పనుల నిమిత్తం వెళ్లాడు. తిరిగి బైక్‌పై ఇంటికి వెళుతున్న క్రమంలో రోడ్డుపై ఉన్న చెట్టును ఢీకొన్నాడు. తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108లో బాధితున్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే బాధితుడు మృతి చెందినట్లు వైద్యులుతెలిపారు. మృతుడు మల్లేశం కొంతకాలంగా కొల్చారం మండలం సూర్య విలేకరిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇదిలా ఉండగా మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## అనుమానాస్పద స్థితిలో ఉద్యోగి మృతి

ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి: రాంనగర్ కాలనీలో అనుమానాస్పద స్థితిలో మున్సిపల్ ఉద్యోగి రమేష్ మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారంచోటుచేసుకుంది. భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా రమేష్ విధులు నిర్వహిస్తున్నాడు. తన ఇంట్లోనే అనుమానస్పదంగా మృతి చెంది కనిపించాడు. భార్య, పిల్లలు ఇంట్లో లేకపోవడంతో స్థానికులుపోలీసులకు సమాచారం అందించారు. డిఎస్పి సంపత్‌రావు కేసు నమోదు చేసుకొని వివరాలు సేకరిస్తున్నారు. క్లూస్ టీంతో దర్యాప్తు అనంతరం మృతికి గల కారణాలు వెల్లడిస్తామని డిఎస్పి తెలిపారు.

# మోదీ ప్రభ తగ్గింది

### వరంగల్ ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి



ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని వరంగల్ ఎంపి కడియం కావ్య అన్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నానన్నారు. తనపై నమ్మకంతో ఓటు వేసిన వరంగల్ ప్రజలకు, ఎన్నికలలో ఎంతో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా వరంగల్ నగర మాస్టర్ ప్లాన్ అమలు, ఔటర్ రింగ్‌రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం, కాజీపేట రైల్వే జంక్షన్‌ను డివిజన్‌గా ఏర్పాటు, రైలే కోచ్‌ఫ్యాక్టరీ, హైదరాబాద్ భూపాలపల్లి హైవేను ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చేయడం కోసంకృషిచేస్తానన్నారు.జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం, నీటి వనరులసద్వినియోగం, జిల్లాసమగ్రాభివృద్ధి కోసం పాటు పడతానని చెప్పారు. దేశంలో మోడీ ప్రభ తగ్గిపోయిందని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై నమ్మకంతోనే ప్రజలు తనకు ఓటు వేశారన్నారు. ప్రజలు లౌకిక వాదానికి కట్టుబడి ఉన్నారని, వరంగల్ ప్రజలు అన్ని మతాలకుసమ ప్రాధాన్యం ఇస్తారన్నారు.మతతత్వ విధానాలు అవలంభిస్తున్న బీజేపికి దేశంలో తక్కువ సీట్లు వచ్చాయని, లౌకిక వాదానికి కట్టుబడిన కాంగ్రెస్‌కు సీట్లు పెరిగాయని, దేశ ప్రజలు మోడీని వ్యతిరేఖించారన్నారు. అందరి సహకారంతో అభివృద్ధికి పాటుపడతానని చెప్పారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓట్లను బీజేపికి మరలించడం వల్లనే బీజేపికి 8 సీట్లు వచ్చాయన్నారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,మాజీ మేయర్, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరదలొస్తాయి.. జాగ్రత్త

### మంత్రి సీతక్క దిశానిర్దేశనం



ప్రజాపక్షం/ములుగుప్రతినిధి: వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు అనేక గ్రామాలు నీట మునిగి ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఈ ఏడా ది ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలు పరిశీలించి ఏమైనా మరమ్మత్తులు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే డిఎంఎఫ్ట్ నిధులు మంజూరు చేస్తానని అధికారులకు సూచించారు. కరకట్ట నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని, గోదావరి, జంపన్న వాగు ఉదృతి మూలాన గత ఏడాది అనేక గ్రామాలలో నీరు చేరి ముంపుకు గురైనా పరిస్థితి నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముంపుకు గల కారణాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మారేడుగుండ, చెరువుకట్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని, రైతులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అందరూ పని చేయాలని అధికారులకు సూచన చేశారు.

## ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్,తాగునీరు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః జిల్లాలోని ప్రతి ఇం టికి తాగునీరు అందించాలని, మిషన్ భగీరథ సర్వే విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిషన్ భగీరథ ఎస్ఈ శ్రీనివాస్‌రావుతో కలిసి మిషన్ భగీరథ సర్వే మొబైల్ అప్లికేషన్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే ముఖ్య ఉద్దేశ్యంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ సర్వేకు శ్రీకారం చుట్టిందని ములుగు జిల్లాలో ఈ సర్వే ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవం తం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ సర్వేలో సర్వేయర్‌కు కేటాయించిన గ్రామాలలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని, ఇంటికి నల్లా కనెక్షన్ ఉందా లేదా ఉంటే ఆ కుటుంబానికి సరిపడ నీరు అందుతుందా లేదా కనెక్షన్ ఉన్నా కూడా నల్లా పని చేయకపోతే ఎందుకు పని చేయడం లేదనే అంశాలను పూర్తి వివరాలు మొబైల్ అప్లికేషన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం మిషన్ భగీరథ ఎస్ఈ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మిషన్ భగీరథ సర్వే ముఖ్య ఉద్దేశ్యం ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని నల్లా కనెక్షన్ తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని నల్లా కనెక్షన్ లేని గృహాలకు త్వరలోనే నల్లా కనెక్షన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ సుభాష్, డిఈ హజార్, ములుగు ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓలు, ఏఈలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

## ‘గ్రూపు1’ నిర్వహణపై అవగాహన



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : గ్రూప్1 పరీక్షలకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో చీఫ్ సూపరిండెంట్లు, డిపార్టుమెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఐడెంటిఫికేషన్ అఫీసర్స్, బయోమెట్రిక్ ఆఫీసర్లకు గ్రూప్1 పరీక్షల నిర్వాహనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్ రామరాజు శిక్షకులతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టిజిపిఎస్‌సి ద్వారా ఈ నెల 9న గ్రూప్1 పరీక్షలు జరగనున్నాయన్నారు. గ్రూప్1 పరీక్షలు పటిష్టంగా నిర్వయించి ఇన్న వసతులు కల్పించాలని, సూచించారు. చీఫ్ సూపరిండెంట్లు సిసి ఎమెరాల పర్యవేక్షణలో పరీక్ష నిర్వాహణను చేపట్టాలన్నారు. ఒక గదిలో 24 మంది మాత్రమే పరీక్షలు వ్రాసేవిధంగా ఏర్పాట్లు చేయాలని, అడ, మగ అభ్యర్థులకు విడివిడిగా తనిఖీలకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందం ఒక రోజులో మూడు నుండి ఐదు పరీక్ష కేంద్రాలు తనిఖీ చేయవచ్చని ఆ విధంగా ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు ఐడి కార్డులతో విద్యార్థుల హాల్ టిక్కెట్లను పరిశీలించాలని పరీక్ష కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లకు తప్ప మరెవ్వరికి మొబైల్ ఫోన్లను అనుమతి లేదన్నారు. 3వేల 697 మంది పరీక్షలు రాయనుండగా 14 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 10.30 గంటలకు పరీక్ష ప్రారంభం అయి మద్యాహ్నం 1 గంటల వరకు జరుగుతుందన్నారు. పరీక్షల సమయం పూర్తయ్యే వరకు అభ్యర్థులు హాల్‌లోనే ఉండాలని, పరీక్ష కేంద్రంలోనికి ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. సమయానికి కేంద్రాలకు చేరుకొని పరీక్షలు రాయాలన్నారు.

# ఓక్సనలో అదృశ్యమైన వ్యక్తి శవమై తేలాడు



ప్రజాపక్షం/ మునిపల్లి : మునిపల్లి మండలం కంకోల్ గ్రామ శివారులో ఓక్సన్ విశ్వవిద్యాలయంలో అదృశ్యమైన వ్యక్తి శవమై తేలాడు ఈ నెల 2వ తేదీన ఓక్సన బిజినెస్ యూనివర్సిటీలోకి పనికి వెళ్లిన సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన సంగమేశ్వర్ అదృశ్యంపై కుటుంబ సభ్యులు యూనివర్సిటీ ముందు గత మూడు రోజులుగా పెద్ద ఎత్తున గ్రామస్థులతో కలిసి ధర్న నిర్వహించారు. అయినా యాజమాన్యం నుంచి స్పందన రాకపోవడంతో జాతీయ రహదారిపై ధర్న నిర్వహించారు. సంఘటన స్థలానికి ఏఎస్పీ చేరుకుని భాదితులతో మాట్లాడి సముదాయించే ప్రయత్నం చేశారు. యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన లేకపోగా గురువారం సదాశిపపేట మండల పరిధిలోని నూరారం గ్రామ శివారులోని గంగకత్వ వాగులో సంగమేశ్వర్ శవమై కనిపించాడు ఓక్సన్ యూనివర్సిటీలో అదృశ్యమైన వ్యక్తి ఏ విధంగా శవంగా మారాడని బంధువులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై సదాశివపేట పోలీసులుకేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**ఓక్సన్ యూనివర్సిటీ సిబ్బందిపైనే అనుమానం**

సంగమేశ్వర్ బామ్మర్ది శ్రీనివాస్ ఓక్సన్ యూనివర్సిటీలో పనికి వెళ్లిన సంగమేశ్వర్ కారణం యూనివర్సిటీ అధికారులదే ,డ్యూటికి వెళ్లిన సమయంలో అనుమానాస్పదంగా కారు అందులో వ్యక్తులు ఉన్నట్లు సీసీ పుటేజీలో ఉందని తెలిపారు. దీనికి ఓక్సన యూనివర్సిటీదే పూర్తి భాద్యత అని శ్రీనివాస్ తెలిపారు. మృతికి కారణమైన యాజమాన్యం పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

## పక్క రాష్ట్రాలకు విక్రయిస్తే చర్యలు



ప్రజాపక్షం/వాజేడు: ఛత్తీస్‌గడ్, మహారాష్ట్ర రాష్ట్రాలకు ఎరువులు విక్రయాలు జరపరాదని, ఒక వేళ ఎవరైనా నిబంధనలుఅతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని టాస్క్ ఫోర్స్ టీం హెచ్చరించారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోచెరుకూరు,చంద్రుపట్ల,ధర్మారం, పేరూరు గ్రామాలలో శుక్రవారం పోలీస్‌శాఖ, వ్యవసాయశాఖ కూడిన టాస్క్‌ఫోర్స్ టీం తనిఖీలు చేసింది.రిజిస్టర్స్, బిల్ బుక్స్ గ్రౌండ్ బ్యాలెన్స్‌లను పరిశీలించారు. ఈ తనిఖీలలో ఏటూరునాగారం మండల వ్యవసాయాధికారి ఆర్ వేణుగోపాల్, వాజేడు మండల వ్యవసాయ అధికారి జి నరసింహారావు, ఏఈఓ రాజు, హరీష్, కానిస్టేబుల్ ఏ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శ్రీరాంనాయక్‌కు అభినందనలు

### నీట్‌లో 2వ ర్యాంకు సాధించిన ఎస్పీఆర్ విద్యార్థి



ప్రజాపక్షం/హసన్‌పర్తి: మండలంలోని ఎల్లాపూర్ శివారులోని ఎస్‌పీఆర్ స్కూల్ విద్యార్థి లావుడ్య శ్రీరాంనాయక్ వైద్య విద్య ప్రవేశ పరీక్ష అయిన నీట్. 2024లో ఆల్ ఇండియా 2వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ గౌరిశెట్టి జగన్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని అభినందించి పూలబొకే అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ మాట్లాడుతూ.. మారుమూల గ్రామం నుంచి వచ్చిన విద్యార్థి శ్రీరాంనాయక్ తమ పాఠశాలలో 7వ తరగతి నుంచి చదువుతు నేడు ఇంత పెద్ద ఘన విజయం సాధించాడన్నారు. కాగా తమ పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక బోధనా వ్యూహాలు, నిర్దిష్ట ప్రణాళికలు, ప్రతీ కార్యక్రమంలో నైతిక, సామాజిక విలువలు ఉండేలా బోధిస్తూ విద్యార్థుల ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించేలా విద్యను అందించడమే అన్నారు. పాఠశాలలో జరిగే బేసిక్స్ ప్రోగ్రాం సరైన రీతిలో అభ్యసిస్తూ ప్రతీ రోజు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జీవశాస్త్రంలో నిష్ణాతులైన అంకిత భావంతో ప్రస్తుత విద్యా విధానంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ విద్యార్థులకు సృజనాత్మకతతో కూడిన విద్యను అందించినట్లు తెలిపారు. విద్యార్థి శ్రీరాంనాయక్ మాట్లాడుతూ.. నీట్ ఆల్ ఇండియా 2వ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన పాఠశాల డైరెక్టర్ గౌరిశెట్టి జగన్‌మోహన్, ప్రిన్సిపాల్ శేషగిరిరావు, ఉపాధ్యాయులకు, ఇంటర్ స్థాయిలో నారాయణ సంస్థల శ్రీనివాసరావు, సాయి లక్ష్మి , లెక్చరర్స్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 16 కేంద్రాలలో 9,672 మంది అభ్యర్థులు

### ఎస్పీ చెన్నూరి రూపేష్



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: జూన్ 9వ తేదిన జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు, జిల్లా వ్యాప్తంగా 16 సెంటర్లలో పరీక్ష రాయనున్న 9672 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు, పరీక్ష ఉదయం 10 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున అన్ని రకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. పరీక్షకు వచ్చే అభ్యర్థుకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా పట్టణ ప్రధాన రోడ్డులు చౌరస్తాలలో సూచన బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అత్యవసర సేవలకు ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ సిబ్బంది ఉంటారని, రెండుమూడు సెంటర్లకు ఒక అంబులెన్స్ అందుబాటులో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎవ్వరు కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి వీలులేదన్నారు. ఎగ్జామ్స్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఏలాంటి జిరాక్స్ షాపులు తెరచి ఉంచరాదని షాపు యజమానులకు సూచనలు చేశారు. గ్రూప్ 1 ఎగ్జామ్ రాసే అభ్యర్థులకు అసౌకర్యం కలుగకుండా టీజిఆర్టీసీ డిపార్మెంట్ వారు ప్రతి సెంటర్‌కు స్పెషల్ బస్సులు నడపడం జరుగుతుందన్నారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని అభ్యర్థులు బయోమెట్రిక్ వెరిఫికేషన్ సిబ్బందికిసహకరించవలసిదిగా సూచించారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టిస్ మాస్‌కాపింగ్ చేసినట్లు తేలితే చట్ట రీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**గ్రూప్ –1 పరీక్ష కేంద్రాల వివరాలు**

గాంధీ ఇన్సిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ (గీతం కాలేజ్ రుద్రారం) ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజ్, సెయింట్ అంధోనీ జూనియర్ కాలేజ్ శాంతినగర్, =1 సెయింట్ ఆంథోని హై స్కూల్ శాంతినగర్,1 పాలిటెక్నిక్ కాలేజ్ శివంపేట, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, టీఎన్జీవో భవన్ బ్యాక్ సైడ్, 1 కరుణ స్కూల్, 1 ఎస్‌వి జూనియర్ కాలేజ్, 1 జెఎన్‌టియు ఇంజనీరింగ్ కాలేజ్, 2 ఎల్లంకి ఇంజనీరింగ్ కాలేజ్ కృష్ణారెడ్డి పేట్ 1 రత్నపురి ఇన్సిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ హత్నూర 1 కారామెల్ స్కూల్ చింతల్ చెర్వు 1.

# చోరీలకు పాల్పడుతున్న మహిళా దొంగ అరెస్టు

### రూ. 2.50 లక్షల విలువైన 35 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఒంటరి మహిళా రోగులను లక్ష్యంగా చేసుకొని గొలుసు చోరీలకు పాల్పడుతున్న మహిళా దొంగను మట్టెవాడ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ కిలాడి మహిళ నుంచి రూ. 2.50 లక్షల విలువైన 35 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ తెలిపారు. ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలను ఏసీపీ నందిరాం నాయక్ తెలుపుతూ కరీంనగర్ జిల్లా ముల్కనూరు గ్రామానికి చెందిన తురసటి శారద సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో చికిత్స కోసం ఒంటరిగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఒంటరి రోగులతో పరిచయం పెంచుకొని వారితో చనువుగా ఉంటూ సదరు మహిళా రోగులను నిందితురాలు నిర్మానుష్యమైన ప్రదేశాలకు తీసుకెళ్లి అక్కడ మహిళా రోగులను అదును చూసుకొని బెదిరింపులకు పాల్పడటంతో పాటు కొట్టి వారి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు చోరీకి పాల్పడేది. ఇదే తరహాలో నిందితురాలు గత నెల 28న చికిత్స కోసం ఎంజీఎంకు వచ్చిన మహిళా రోగుల వద్ద బంగారు గొలుసును చోరీ చేసింది. ఈ సంఘటనపై బాధిత మహిళా ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని ఇన్‌స్పెక్టర్ గోపి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పోలీసులకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకొని మట్టెవాడలో నిందితురాలిని గుర్తించడం జరిగింది. నిందితురాలు మరోమారు చోరీ చేసేందుకు ఎంజీఎంకు వచ్చినట్లుగా పోలీసులకు పక్కా సమాచారం రావడంతో ఎస్సై విఠల్ తన సిబ్బందితో వెళ్లి నిందితురాలిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించడంతోపాటు గతంలో ఎల్కతుర్తి, హుజురాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడినట్లుగా అంగీకరించడంతో పాటు ఆమె ఇచ్చిన సమాచారంతో చోరీ సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకొని మహిళా దొంగను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా నిందితురాలిని పట్టుకోవడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబర్చిన మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపి, ఎస్సై విఠల్, కానిస్టేబుళ్లు అలీ, హరికాంత్, రాజేందర్, మహిళా కానిస్టేబుల్ రమ్యను వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ అభినందించారు.

## చివరి ఆయకట్టుకు నీరందించండి

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు లిఫ్ట్ ఇరిగేషన్ పథకంతో ఎస్ఆర్ఎస్పీ డీబీఎం 38 కాలువ ద్వారా భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి, రేగొండ, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లోని చివరి ఆయకట్టుకు నీరందించి, అన్ని చెరువులను నీటితో నింపాలని నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి శుక్రవారం మేడిగడ్డ బ్యారేజీ వద్ద భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరారు. ఈ మేరకు వారికి ఎమ్మెల్యే రెండు లెటర్లను అందజేశారు.గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ కవర్ కానటువంటి గ్యాప్ ఆయకట్టు ద్వారా భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం, భూపాలపల్లి మండలాల్లోని సుమారు 25 వేల ఎకరాలకు నీటిని అందించడం జరుగతుందని వివరించారు. ఈ రెండు ప్రాజెక్టులపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి త్వరలోనే ప్రాజెక్టులకు మంజూరు చేయించి ఇస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే జీఎస్సార్ తెలిపారు.

# ఆసిఫాబాద్ గ్రూప్-1 పరీక్షకు 13 కేంద్రాలు

కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల సమావేశ మందిరంలో అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణు, అడిషనల్ ఎస్పి ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ ఆర్‌డిఒలు లోకేశ్వర రావు, కాశబోయిన సురేష్, జిల్లా ప్రాంతీయ సమన్వయ కర్త లక్ష్మి నరసింహం, ఆసిఫాబాద్ డిఎస్‌పి సదయ్యతో కలిసి గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో విధులు నిర్వహించే డిపార్ట్మెంట్ అధికారులు, రూట్ అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులు, పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే పాల్గొన్నారు. జిల్లాలో జూన్ 9న నిర్వహించే గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షల కొరకు 13 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రం ఆసిఫాబాద్‌లో 06 కేంద్రాలు 1271 మంది అభ్యర్థులు, కాగజ్ నగర్ పట్టణంలో 07 కేంద్రాలు 1512 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతారని అన్నారు. ఉదయం 9 గంటలకే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. 10 గంటల తరువాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, చరవాణిలను ఎట్టి పరిస్థితుల్లో పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించేది లేదన్నారు. మహిళా అభ్యర్థులు ఎటువంటి ఆభరణాలు ధరించి రాకూడదని అన్నారు. అభ్యర్థులు బాల్పెన్, హాల్ టికెట్, రెండు పాసో ఫోటోలు, ఆధార్ కార్డు/ పాన్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను వెంటతెచ్చుకోవాలని అన్నారు, డిపార్ట్మెంట్ అధికారులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను సందర్శించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, ఫర్నీచర్, టాయిలెట్లు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు ఉండేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెంట్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. పరీక్షా సమయం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని తెలిపారు. అభ్యర్థులను పరీక్షా సమయం ముగిసేవరకు బయటకు పంపకూడదన్నారు. దివ్యాంగ అభ్యర్థులకు కాగజ్ నగర్, ఆసిఫాబాద్‌లోని పరీక్షా కేంద్రాల్లో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రూట్ అధికారులు పరీక్ష జరిగే ఉదయం 6 గంటలకు జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన వాటిల్లో నిర్ణయించిన ప్రశ్నాపత్రాలను తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లకు పోలీస్ బందోబస్తు మధ్య అందించాలన్నారు. తిరిగి పరీక్షా ముగిసిన అనంతరం జవాబు పత్రాలను స్ట్రాంగ్ రూంలకి బందోబస్తు మధ్య తరలించి అప్పజెప్పాలన్నారు. పరీక్ష జరిగే సమయంలో పట్టణాలలో అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు 3 కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. అభ్యర్థుల కొరకు బస్సులను సమయానుకూలంగా నడిపేలా ఆర్‌టిసి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బంది అవసరమైన మందులతో పాటు ఒఆర్‌ఎస్ ప్యాకెట్లతో అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఐడెంటిఫికేషన్ అధికారులు అభ్యర్థులు పరీక్షా కేంద్రంలో ప్రవేశించే సమయంలో అభ్యర్థులను, హాల్ టికెట్లో ఉన్న ఫోటోను, ఐడీ కార్డులో ఉన్న ఫోటోను పరీక్షించి లోపలికి పంపించాలన్నారు. ఉదయం 9.30 నుండి బయోమెట్రిక్ ద్వారా అభ్యర్థుల వేలిముద్రలు తీసుకోవాలన్నారు. అధికారులు తమకు కేటాయించిన విధులను సమన్వయంతో, నిబద్ధతతో నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దారులు, జిల్లా అధికారులు, ఐడెంటిఫికేషన్, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో జిల్లా విద్యార్థిని ప్రతిభ

కలెక్టర్ బదావత్ సంతోష్



ప్రజాపక్షం/మంచిర్యాల ప్రతినిధి : ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లాకు చెందిన విద్యార్థిని దుర్గం మమత రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు, జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, కళాశాల ప్రత్యేక అధికారి సుమనచైతన్య, సుధారాణితో కలిసి విద్యార్థిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థిని దుర్గం మమత ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో మరింత విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణిస్తూ జిల్లాకు, విద్యా సంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, ఉన్నత చదువులు అభ్యసించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు వచ్చేశాయ్



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా నుండి ముత్తారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయానికి ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసే పాఠ్య పుస్తకాలు శుక్రవారం వచ్చేశాయ్. ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మి మాట్లాడుతూ ముత్తారం మండల పరిధిలోని ప్రైమరీ పాఠశాలలు 18 హై స్కూల్ 8 యుపిఎస్ పాఠశాలలో మూడు ఉండగా ఆయా పాఠశాలకు త్వరలోనే ఈ పాఠ్యపుస్తకాలను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందజేయనున్నట్లు వారు తెలిపారు.2024 25విద్యా సంవత్సరంలో మన ఊరుమనబడి కార్యక్రమంలో కొత్త ప్రవేశాలు పొందిన వారితోపాటు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించనున్నారు. పుస్తకాల కొరత లేకుండా విద్యా సంవత్సరం బోధన సాఫీగా జరిగేలా విద్యాశాఖ చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.

## ఆర్మీ జవాన్ కుటుంబానికి, కాంగ్రెస్ నాయకులు పరామర్శ



ప్రజా పక్షం/ఇచ్చోడ : ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఆర్మీ జవాన్ గా విధు లు నిర్వహిస్తూ గుండె పోటుతో మృతి చెందిన సిరికొండ మండల కేంద్రానికి చెందిన సూర్యవంశీ రాజేశ్వర్ కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ అన్నారు. విధులు నిర్వహిస్తూ ఇటీవలను ఆర్మీ జవాన్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం బాధిత ఆర్మీ కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చా రు. జవాన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా ఇంఛార్జీ మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం తరుపున సహాయాన్ని అందించేలా తన వంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోథ్ ఇంఛార్జీ ఆడె గజెం దర్, నాయకులు మైమూద్ ఖాన్, బొడ్డు నవీన్, ముస్తాఫా, షేక్ ఇమామ్, రంజాన్, మల్లేశ్, లక్ష్మ ణ్, దత్తు, రాజారాం, రాకేశ్, ప్రవీణ్, రషీద్, బాలాజీ, అమృత్, దేవదాస్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభం కాని పశువైద్యశాల భవనం




ప్రజాపక్షం/కాసిపేట : కాసిపేట మండలం దేవాపూర్ పంచాయతీ ఆవరణలో రూ. 20 లక్షల వ్యయంతో రెండేళ్ల కిందట నిర్మించిన పశు వైద్య కేంద్ర భవనం ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో పశువులను వైద్యం కోసం దేవాపూర్, సోనాపూర్, మాద్దిమాడ, గట్రావ్ పల్లి, చింతగూడెం, తదితర గ్రామాల నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాసిపేట కేంద్రానికి తీసుకెళ్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చొరవ తీసుకొని భవనం ప్రారంభించాలని కోరుతున్నారు.

## ఒకే రకం విత్తనాన్ని విత్తుకోవద్దు



ప్రజాపక్షం/ ఇచ్చోడ : ఖరీఫ్ సాగులో రైతులు ఒకే రకమైన పత్తి విత్తనాన్ని విత్తుకోవద్దని, రెండు లేదా మూడు రకాల కంపెనీలకు చెందిన విత్తనాలను విత్తుకోవాలనీ స్థానిక వ్యవసాయ విస్తరణ అధి అనుదీప్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని దుబార్‌పేట గ్రామంలో గిరిజన రైతులకు ఖరీఫ్ సాగుపై అవగాహన కల్పించారు. వర్షపాతం అనుకూలంగా కురిసిన తరువాత విత్తుకోవాలన్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలనీ, పంట కాలం పూర్తయ్యే వరకు రసీదును జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : లోక్ సభ సాధారణ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.లోక్ సభ ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉండడం వలన ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా నిర్వహించబడలేదని, ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ ముగిసినందున తిరిగి ఈ నెల 10నసోమవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి ప్రజావాణిలో తమ అర్జీలను అందించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అటవీ భూమిని ఆక్రమించడానికి యత్నించిన వారిపై కేసు నమోదు



ప్రజా పక్షం/కాగజ్ నగర్ రూరల్ : కాగజ్ నగర్ రేంజ్ పరిధిలో గల కడంబా, మండువా ప్లాంటేషన్స్‌లో మొక్కలు తొలగించి అక్రమంగా అటవీ భూమిని ఆక్రమించడానికి యత్నించిన ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు కాగజ్ నగర్ రేంజ్ అధికారి రమాదేవి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం అటవీశాఖ ఆధ్వర్యంలో 20/22/23 సంవత్సరంలో మండువా ప్లాంటేషన్ లో 25 హెక్టార్లలో నాటిన మొక్కలతో పాటు అదే సంవత్సరంలో కదంబ ప్లాంటేషన్ లో 20 హెక్టార్లలో నాటిన మొక్కలను కొంతమంది కదంబ గ్రామ ప్రజలు కొంత మేరకు తొలగించి అక్రమంగా అటవీ భూమిని దున్ని ప్లాంటేషన్ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. శుక్రవారం ఘటన స్థలానికి వెళ్లి విచారణ చేశామని ఈ మేరకు మల్లయ్య, భీమయ్య, సత్తయ్య, మల్లేష్, జనార్ధన్ అనే ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని, మిగతా వ్యక్తుల కోసం దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఎవరైనా అటవీ భూమిని అక్రమంగా ఆక్రమించిన, అటవీశాఖ ఆధ్వర్యంలో ప్లాంటేషన్లో నాటిన మొక్కలను తొలగించిన అట్టి వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎఫ్‌ఆర్‌ఒ వెంట డిప్యూటీ ఆర్‌ఒలు బాబు పాటేకర్, రమాదేవి, ఎఫ్‌ఎస్‌ఒ రామ్ రాజ్, మనోహర్, ఎఫ్‌బిఒ సుభాన్ గౌరీ, ఆటవి శాఖ సిబ్బంది ఉన్నారు.

## మోదీ మోసాలపై నిరంతరం పోరాడుతాం... ఎమ్మెల్యే

కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలందరికి కృతజ్ఞతలు

ఎమ్మెల్యే విజయరమణ రావు



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధిః నరేంద్ర మోడీ మోసాలపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాడుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లిలో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. 10ఏళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజలకు ప్రధానిగా మోడీ ఏం చేశారని ప్రశ్నించారు. ఏడాదికి 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ యువతను మోసం చేశారని విమర్శించారు. యువశక్తిని నిర్వీర్యం చేసిన బీజేపీకి దేశంలో ఆదరణ తగ్గిందని అన్నారు. రాహుల్ గాంధీ యాత్ర ద్వారా చేసిన పోరాటం ఫలించిందన్నారు. రాహుల్ భావి భారత ప్రధాని కావడం ఖాయమన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు బీజేపీ అయోధ్య రామ మందిరం నిర్మాణం, అక్షింతల పేరిట ప్రజలను మతం పేరుతో ఆకర్షించేందుకు కుట్ర చేసి లబ్ధి పొందారని దుయ్యబట్టారు. ప్రధానిగా మోడీ దేశ ప్రజలకు చేసిన మేలు ఏంటిదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ పూర్తిగా ఉనికిని కొల్పోయిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి ప్రజలు మద్దతు తెలిపారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. పెద్దపల్లిలో త్వరలోనే బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు తెచ్చి భూసేకరణ, రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేశాం.ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. నియోజక వర్గంలో 165 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 27762 మంది రైతుల నుంచి రూ. 392.26 కోట్ల విలువ చేసే 17,87,101 క్వింటాళ్ల ధాన్యం కొన్నట్లు ప్రకటించారు. కొన్న 3రోజుల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇప్పటివరకు 26,852మంది రైతులకు రూ. 364.33 కోట్లు చెల్లించినట్లు పేర్కొన్నారు. నూరు శాతం కొనుగోళ్లు పూర్తి చేసి 93 శాతం చెల్లింపులు చేశామన్నారు. గృహవసరాలకు ఉచితంగా ఇసుక తీసుకెళ్ళేలా ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీ గెలుపుకు సహకరించిన ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ వంశీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాలను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

ఎస్పి సురేష్ కుమార్



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ ప్రతినిధి : మూగజీవుల అక్రమ రవాణాను కట్టడి చేయడానికి జిల్లాలోని సరిహద్దుల్లో ఆరు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కె. సురేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు, లేదా కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలే తప్ప, స్వయంగా వెళ్లి అక్రమంగా అడ్డుకొని గొడవలు సృష్టించినట్లయితే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున, పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారుల సమన్వయంతో ఆరు చెక్ పోస్ట్ నిర్వహించి పశువుల అక్రమ తరలింపునకు పాల్పడకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. బక్రీద్ పండుగను శాంతి పూర్వకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి ప్రణాళికలతో కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర సరిహద్దులతో పాటు జిల్లా అంతట ఆరు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రధాన పశువుల సంతలో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని అన్నారు. వధశాలకు అనుమతి లేని పశువులను, దూడలను, గోవులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, పశువుల వ్యాపారులు పశువుల రవాణా సున్నితమైన అంశంగా గమనించాలన్నారు. పశువులను ఒకచోట నుండి మరొక చోటికి తరలించడానికి పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు, పశువుల సంతలో కొనుగోలు చేసిన పశువులను తీసుకొని వస్తున్నట్లయితే వాటిని అమ్మిన వారి వివరాలు, సంబంధిత పశువైద్యాధికారి ధ్రువీకరించిన ఆరోగ్య, రవాణాకు అనుమతి పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రవాణా చేస్తున్న సమయంలో పశువులకు ఎలాంటి హాని తలపెట్టిన, హింసించిన చట్టప్రకారం తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు, పశుసంవర్ధక శాఖ అధికారులకు ఉంటుందని తెలిపారు.

## నాణ్యమైన విద్య అందించాలి



ప్రజాపక్షం /రామగిరి : రామగుండం సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న వాణి స్కూల్లో సింగరేణి పిల్లలకు ప్రభావిత గ్రామాల పిల్లలకు నాణ్యమైన విద్యను అతి తక్కువ ఖర్చుతో అందించాలని కోరుతూ రామగిరిబిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొల్మూరు శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో అర్జీ శ్రీ డివైజియం రవీందర్ రెడ్డి కి శుక్రవారం వినతి పత్రం అంద జేశారు.సెంటనరి కాలనీలో సింగరేణి యాజమాన్యం సహకారంతో కార్మికుల పిల్లలకు ప్రభావిత గ్రామ పిల్లలకు నాణ్యమైన విద్యను అతి తక్కువ ఖర్చుతో ఇవ్వాలని స్కూలును వాణి స్కూల్ విద్యా సంస్థకు లీజుకు ఇవ్వడం జరిగింది కానీ ఈ ప్రైవేటు విద్యాసంస్థ కార్మికుల పిల్లలను ప్రభావిత గ్రామ పిల్లలను దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తుందని 25 సంవత్సరాలుగా లక్షల రూపాయలు దోచుకుంటున్న కూడా సింగరేణి అధికారులు నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారని సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమమే మా ధ్యేయమని చెప్తున్నా అది కేవలం మాటలకే పరిమితం అవుతుంది.. ఇప్పటివరకు ఈ యొక్క విద్యాసంస్థ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఎస్సీ ఎస్టీలకు విద్యాహక్కు చట్ట ప్రకారం ఫీజు రాయితీ ఉండగా దానిని కూడా ఖాతరు చేయడం లేదని కార్మికులు కష్టపడి ప్రతి సంవత్సరం లాభాల బాటలో కంపెనీ తీసుకువస్తుంటే కనీసం మా పిల్లలకు నాణ్యమైన విద్య కూడా సింగరేణి యాజమాన్యం అందించడం లేదని కార్మికులు బాధపడుతున్నారని కార్మిక సంఘాలు మరియు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు కూడా పట్టించుకోవడం లేదని సింగరేణి అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి పిల్లల బంగారు భవిష్యత్తు కొరకై ఈ యొక్క విద్యాసంస్థతో అగ్రిమెంట్ను రద్దుచేసి సింగరేణి యాజమాన్యమే నడపాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని లేనిపక్షంలో పెద్ద ఎత్తున బిజెపి పార్టీ తరఫున కార్మికులు కార్మికుల పిల్లలతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సెంటనరీకాలనీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్, శ్రీకాంత్, సురేష్,రాజు ఉన్నారు.

## అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

కలెక్టర్ బదావత్ సంతోష్



ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి : గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష జూన్ 9న ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1 గంల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు హాల్ టిక్కెట్లను టిజిపిఎస్‌సి వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని, ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గంటల తరువాత పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉండదని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను ఒక రోజు ముందుగా నిర్ధారించుకోవాలని తెలిపారు. అభ్యర్థులకు అందించే వ్యక్తిగత ఒఎంఆర్ షీట్లపై సంబంధిత అభ్యర్థుల వివరాలు ముద్రించి వస్తాయని, అట్టి వివరాలతో పాటు, పరీక్ష నియమ, నిబంధనలను సరి చూసుకోవాలని తెలిపారు. పరీక్షలో అభ్యర్థులకు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా నమూనా ఒఎంఆర్ షీట్‌ను వెబ్ సైట్‌లో పొందుపర్చడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు పాటించవలసిన నియమాలను హాల్ టిక్కెట్లపై కూడా ముద్రించడం జరిగిందని, అభ్యర్థులు ఈ నియమాలను తెలుసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలో 9.30 గంలకు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రారంభించడం జరుగుతుందని, బయోమెట్రిక్ అటెండెన్స్ ఇవ్వకుండా ఏ అభ్యర్థి కూడా పరీక్ష కేంద్రం నుండి బయటకు వెళ్ళరాదని, ఒకవేళ వెళ్ళినట్లయితే అట్టి అభ్యర్థి ఒఎంఆర్ షీట్ పరిగణలోకి తీసుకోబడదని, బయోమెట్రిక్ తీసుకునేందుకు అభ్యర్థుల చేతివేళ్ళపై ఎలాంటి మెహందీ, తాత్కాలిక టాటూస్, ఇతరత్రా ఉండరాదని తెలిపారు. బూట్లు, మొబైల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు (కాలిక్యులేటర్, పేజర్, ట్యాబ్లెట్లు, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మ్యాథమెటికల్ లాగ్ బుక్స్, లాగ్ వ్యాలెట్, హ్యాండ్ బ్యాగ్, జోలాస్, పౌచెస్, వైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చాట్స్, జువెల్లరీ, ఇతర ఉపకరణాలు, రికార్డింగ్ పరికరాలు మొదలగు) ను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని, అభ్యర్థికి సంబంధించిన వస్తువులను భద్రపరచేందుకు ఎలాంటి సౌకర్యం కల్పించడం జరుగదని తెలిపారు. ప్రతి అరగంటకు ఒకసారి సమయాన్ని తెలియజేసేలా గంట మ్రోగించడం జరుగుతుందని, అభ్యర్థులు ఇన్విజిలేటర్ల ద్వారా సమయాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే ముందుగానే పరీక్ష సంబంధించిన ప్రతి నియమ, నిబంధనలను చదువుకొని పూర్తిగా తెలుసుకొని ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో పాటు ప్రభుత్వంచే జారీ చేయబడిన ఏదైనా ఒక ఫోటో గుర్తింపు కార్డు (పాస్పోర్ట్, పాన్కార్డు, ఓటరు కార్డు, ఆదార్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ ఇతరత్రా) తీసుకురావాలని, క్రొత్తగా దిగిన పాస్ పోర్ట్ సైజ్ ఫొటో హాల్ టిక్కెట్‌పై అతికించాలని తెలిపారు. హాల్ టికెట్‌ల్లో ఫొటో సరిగా లేనట్లయితే టిజిపిఎస్‌సి వెబ్ సైట్‌లో ఉంచిన అండర్ నమూనా తీసుకొని 3 పాస్ ఫొటో సైజ్ ఫొటోలపై గెజిటెడ్ అధికారుల సంతకం చేపించి ఆఖరుగా చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకం తీసుకొని రావాలని తెలిపారు. గ్రూప్1 పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 384 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు, నిరంతర విద్యుత్ సరఫరా, వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు, మందులు, ప్రథమ చికిత్స కిట్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీరు ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. సందేహాల నివృత్తి, సహాయం కొరకు ప్రత్యేక హెల్ప్ లైన్ నం. 08736 250500 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు




ప్రజాపక్షం/కాగజ్ నగర్ : మహిళలు, విద్యార్థినిలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మహిళలు వేధింపులకు గురైతే షీ టీం లేదా డయల్ 100ను సంప్రదించాలని షీ టీం సభ్యులు రమాదేవి తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్‌పి కె.సురేష్ కుమార్ ఆదేశాల మేరకు కాగజ్ నగర్ డివిజన్ పరిధిలో గల పదవ తరగతి పరీక్ష కేంద్రంలో విద్యార్థిని విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. షీ టీం కాగాజ్ నగర్ ఫోన్ నంబర్ 8712670565 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు రమాదేవి సునీత పాల్గొన్నారు.

# 'బడిబాట'కు సరికొత్త ప్రచారం




## అమ్మ కమిటీలకే బాగోగులు.. బాధ్యతలు

### ప్రైవేటు మోజు నుంచి తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చే ప్రయత్నం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** 'బడిబాట'కు సరికొత్త ప్రచారాన్ని ప్రభుత్వం చేపట్టింది. అమ్మ కమిటీలకే బాగోగులు, బాధ్యతలు అప్పగించింది. ప్రైవేటు మోజు నుంచి తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నది. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావడం.. విద్యార్థుల నమోదు శాతం పెంచటం.. లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపట్టింది. ఈసారి ప్రభుత్వం వినూత్నంగా ప్రచారం ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 6వ తేదీ నుంచి మొదలైన బడిబాట ఈనెల 19వ తేదీ వరకు చేపట్టనున్నారు. బడి ఈడు పిల్లలను, బడి మానేసిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అమ్మ ఆదర్శ కమిటీలతోపాటు, విద్యా శాఖాధికారులు, హెడ్మాస్టర్లు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని తల్లిదండ్రులను చైతన్యవంతులను చేస్తోంది. ప్రైవేటులో చేరితే రూ.50 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు ఖర్చవుతుందని, ఇప్పుడు ఆదా చేసే డబ్బును మీ పిల్లల ఉన్నత చదువులకు పొదుపు చేయమంటూ సరికొత్తగా ప్రచారం చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ప్రైవేటుపై మోజు తగ్గించేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా తల్లిదండ్రుల్లో మార్పు తీసుకురావాలని ప్రయత్నాలు ప్రారంభించిందని అధికారవర్గాలు తెలిపాయి. రాష్ట్రమంతటా ప్రతి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసింది. వీటి అధ్వర్యంలో అన్ని పాఠశాలలను కొత్త హంగులతో తీర్చిదిద్దుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్, తెలుగు మీడియంలో విద్యాబోధనతోపాటు విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తోంది. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఒక జత షూస్‌ను ఉచితంగా అందిస్తోంది. ఇదే బడిబాట సందర్భంగా ప్రైవేటు స్కూళ్లపై మోజు తగ్గించి ప్రభుత్వ పాఠశాల పునర్ వైభవానికి కృషి చేసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని, తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చేందుకు ప్రయత్నం జరగాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విద్యాశాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల బాగోగులు, బాధ్యతలను అమ్మ కమిటీలకు అప్పగించటం ద్వారా ఈ విద్యా సంవత్సరంలో ఆశించిన స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో మొత్తం 26823 పాఠశాలల్లో 20680 చోట్ల ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేశారు. 17729 పాఠశాలల్లో అవసరమైన పనులన్నీ ఈ కమిటీలకు అప్పగించారు. పాఠశాలల్లో తలుపులు, కిటికీలు, బ్లాక్ బోర్డులు, ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల తాత్కాలిక మరమ్మతుల పనులన్నింటినీ ప్రభుత్వం ఈసారి వేసవిలోనే మొదలు పెట్టింది. ఈ పనులకు రూ.667.25కోట్లు కేటాయించింది. అందులో ఇప్పటికే రూ.147 కోట్లు కమిటీలకు అడ్వాన్సుగా చెల్లించినట్లు అధికారవర్గాలు తెలియజేశాయి.

## అగ్నిపర్వతంపై ఆ ఇద్దరు మహిళలు

### ప్రపంచంలోనే అరుదైన ఘనత

### కరీంనగర్‌వాసికి దక్కిన అవకాశం



**ప్రజాపక్షం/కరీంనగర్ :** భారతదేశ చరిత్రలో మరో అరుదైన ఘటన ఆవిష్కృతమైంది. ఆసియాఖండంలో ఏకైక అగ్నిపర్వతం అండమాన్ నికోబార్ దీవులలో బెరన్ ఐలాండ్‌లో ఉంది. ఆ అగ్నిపర్వతంపై మొదటిసారిగా ఇద్దరు మహిళలు అడుగుపెట్టడం ద్వారా ప్రపంచ చరిత్రలో అగ్నిపర్వతంపై అడుగుపెట్టిన మహిళలుగా చరిత్రకెక్కారు. ఈ ఇద్దరిలో ఒకరు మహమ్మద్ పర్వీన్ సుల్తానా తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ పట్టణ వాసి కావడం గమనార్హం. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్, డెహ్రాడూన్, ఇస్రో ప్రత్యేక పరిశోధన ప్రాజెక్టులో భాగంగా డాక్టర్ మమతా చౌహాన్ ప్రధాన శాస్త్రవేత్త సారథ్యంలో వివిధ రంగాల పరిశోధకుల బృందంలో ఒకరిగా కరీంనగర్ కోతిరాంపూర్‌కు చెందిన మహమ్మద్ పర్వీన్ సుల్తానా పాల్గొన్నారు. గత నెల 29న బెరెన్ ఐలాండ్‌లోని అగ్నిపర్వతంపై వీరు అడుగిడిన చారిత్రక దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఈ పరిశోధనలో అగ్నిపర్వతాల భౌగోళిక పరిణామాలు, శాస్త్రీయ విశ్లేషణ, పనితీరు, ప్రకృతి విపత్తు పరిస్థితులపై అంచనా, అవగాహనకు అక్కడ లభించిన వివిధ రకాల నమూనాలను సేకరించారు. అండమాన ఐలాండ్‌లోని డిగ్లీపూర్ నుంచి రంగౌత్ వరకు సుమారు వంద కిలోమీటర్లపైగా వివిధ ప్రాంతాలో ఉన్న మడ్ వాల్కనోలను పరిశీలించి నమూనాలను సేకరించారు. ఈ సాహసోపేతమైన పరిశోధన పర్యటనకు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్, డెహ్రాడూన్, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, ఇస్రో, ఇండియన్ కోస్ట్ గార్డ్ (రాజ్‌కమల్) నౌక అండమాన నికోబార్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సెన్స్ అండ్ టెక్నాలజీ, అండమాన్ నికోబార్ అడ్మినిస్ట్రేషన్ సహకరించారు.

## రైతుభరోసా హామీ అమలు చేయండి

### నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### ఉజ్జిని రత్నాకర్‌రావు డిమాండ్



**ప్రజాపక్షం/చండూరు :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన రైతు భరోసా సహాయాన్ని వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నర్సింహ్మ భవనంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రత్నాకర్‌రావు మాట్లాడుతూ రైతులకు వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకుండా ప్రకటనలకే పరిమితమవుతుందన్నారు. జూన్ మాసంలోనే రైతు భరోసా సహాయంను రైతు ఖాతాలో జమచేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో కొందరు వ్యాపారస్తులు కొన్ని రకాల ప్రతి విత్తనాలను ఎంఆర్‌పి ధర కన్న ఎక్కువ రేటుకు అమ్ముతున్నారని, దీనిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు గత ప్రభుత్వం రైతు రుణ మాఫీ పూర్తిస్థాయిలో చేయకపోవడంతో బ్యాంకర్లు రైతులను ఇబ్బందులుకు గురిచేస్తున్నారని, ఐదు సంవత్సరాలు రైతు అప్పు ఉంటే కోర్టు ద్వారా నోటీసులు పంపిస్తున్నారని ఆరోపించారు. రైతుకు రెండు లక్షల లోపు ఉన్న అసలు, మిత్తి కలిపి పూర్తిస్థాయిలో మాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య, సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్‌కుమార్, సభ్యులు జెల్ల శ్రీను, చెడుబుద్ది ఊషయ్య, అందిర్క పరమేష్, నెల్లికంటి శంకర్ పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

### సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** ప్రజా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో జరిగే సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని శుక్రవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ఈనెల 15.16తేదీల్లో హనుమకొండ జిల్లా సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించటం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు. రాష్ట్ర నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి, తక్కలపల్లి శ్రీనువాసరావు హాజరవుతారన్నారు. పేదల సమస్యల పరిష్కారంలో సిపిఐ ముందుంటుందన్నారు. కార్యక్రమములో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి, మండల కార్యదర్శి కోట్టే వెంకటెష్, గోకల రాజయ్య, చిల్కు బాబు, మర్రిపల్లి అంకుష్, వెకన్న పాల్గొన్నారు.

## గంధమల్ల రిజర్వాయర్ ద్వారా తాగు, సాగునీరు అందించాలి

### సిపిఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు



**ప్రజాపక్షం/ఆలేరు :** గంధమల్ల రిజర్వాయర్ ద్వారా తాగు, సాగు నీరందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కోరారు. శుక్రవారం ఆలేరు మండల సిపిఐ కౌన్సిల్ సమావేశం చౌడబోయిన పరుశరాములు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగింది. సమావేశానికి గోద శ్రీరాములు హాజరై మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా గంధమల్ల రిజర్వాయర్ కోసం సుదీర్ఘ ఉద్యమాలు నిర్వహించినప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఆలేరు నియోజకవర్గంలో సాగు, తాగునీరు లేక ప్రజలు రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గంధమల్ల రిజర్వాయర్‌కు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించి, ఆలేరు నియోజకవర్గంలో 8 మండలాలకు సాగు, తాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ఆలేరు రెవిన్యూ డివిజన్‌తో పాటు పెద్దవాగు బ్రిడ్జి, రైల్వే బ్రిడ్జి కొలనుపాక, ఇక్కుర్తి, బహుదూర్ పేట కల్వర్టులకు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, అయిలి సత్తయ్య, తెడ్డు ఆంజనేయులు, పానుగంటి రవి, గాదపాక కిష్టయ్య, వీరబోయిన స్వామి సరళ, తేడ్డు ఆంజనేయులు పాల్గొన్నారు. సమావేశంలో అయిలి అంజయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

## అమరుల స్ఫూర్తితో ఉద్యమాలు

### పల్లా దేవేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/చందంపేట :** అమరవీరుల ఆశయ సాధనకు ఎర్రజెండా అండతో పోరాటాలను ఉదృతం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చందంపేట మండలం గన్నేర్లపల్లి గ్రామంలో అమరజీవి పల్లా జనార్ధన్‌రెడ్డి స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనార్ధన్‌రెడ్డి కార్మిక ఉద్యమ నాయకుడిగా, ఆర్టీసి కార్మికుల హక్కుల కోసం జరిగిన అనేక పోరాటాలలో పాల్గొన్నారన్నారు. గన్నేర్లపల్లి గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యం లో పోరాటాలు నిర్వహించారని, గ్రామ ఉప సర్పంచ్‌గా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందించారన్నారు. పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు, భూమిలేని పేదలకు భూములు ఇవ్వాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అనేక పోరాటాల్లో జనార్ధన్‌రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొన్నారన్నారు. దోపిడిలేని సమ సమాజ స్థాపన కోసం తన తుది శ్వాస వరకు ఎర్ర జెండా చేత బట్టి పోరాటాలు నిర్వహించారన్నారు. జనార్ధన్‌రెడ్డి ఆశయ సాధనకు నేటితరం యువకులు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు యాసాని పాండురంగారెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు నూనె రామస్వామి, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంగళయ్య, నాయకులు కృష్ణారెడ్డి, కృష్ణయ్య, ఉపేందర్‌రెడ్డి, పర్వతాలు, బక్కయ్య, వెంకటయ్య, శంకర్, తిరుపతిరెడ్డి, శేఖర్‌రెడ్డి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో ప్రజల గొంతుకగా నిలుస్తా

### భారీ మెజారిటీతో గెలిపించిన సిపిఐకి ధన్యవాదాలు

### ఎంపి కడియం కావ్య



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** పార్లమెంట్‌లో వరంగల్ ప్రజల గొంతుకనై నిలుస్తానని వరంగల్ ఎంపి కడియం కావ్య అన్నారు. శుక్రవారం హన్మకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయాన్ని ఎంపిగా గెలిచిన అనంతరం మొదటిసారిగా కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఐ నాయకులు, కార్యకర్తలు కడియం కావ్య, కడియం శ్రీహరికి స్వాగతం పలికి సత్కరించారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ భారీ విజయానికి కారణమైన సిపిఐ పార్టీ శ్రేణులకు వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో తనను సిపిఐ శ్రేణులు సొంత పార్టీ అభ్యర్థిగా భావించి తన విజయానికి కృషిచేశారన్నారు. తనకు మద్దతు తెలిపి గెలిపించిన సిపిఐ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలపుతున్నానన్నారు. ఎంపిగా వరంగల్ ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా జిల్లాలో పేదలు, గుడిసెవాసులకు ఇండ్లు, ఇండ్ల స్థలాల



పట్టాలు ఇప్పించేందుకు ప్రయత్నిస్తానన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలోబిజెపిని మట్టి కరిపించేందుకు సిపిఐ కార్యకర్తలు గట్టి కృషి చేశారని, వరంగల్‌లో మతోన్మాదులకు చోటు లేదని చాటి చెప్పారన్నారు. పార్లమెంట్‌లో ఈ ప్రాంత సమస్యలపై గళమెత్తాలని, తమ వాణి వినిపించాలని ఎంపి కావ్యను కోరారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయ సారథి, నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర నాయకులు టి.వెంకట్రాములు, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, పి.సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బష్ మియా, మద్దెల ఎల్లేష్, నాయకులు మోతే లింగారెడ్డి, బుస్సా రవిందర్, కర్రె లక్ష్మణ్, గన్నారపు రమేష్, మునిగాల బిక్షపతి, బుస్సా రవీందర్, గుండె బద్రి, కొట్టెపాక రవి, బాషబోయిన సంతోష్, ఏశబోయిన శ్రీనివాస్, కండె నర్సయ్య, మంచాల రమాదేవి, జన్ను రవి పాల్గొన్నారు.

**సిపిఎం కార్యాలయాన్ని సందర్శించిన కడియం కావ్య...** వరంగల్ ఎంపి కడియం కావ్య శుక్రవారం హన్మకొండ రాంనగర్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయాన్ని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారికి సిపిఎం నాయకులు స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం కడియం కావ్య పార్లమెంట్ ఎన్నికలలో తనకు మద్దతు తెలిపిన సిపిఎం నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## తక్షణం 2021 వేతన సవరణ

### టిఎస్‌ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఆర్‌టిసి కార్మికులకు 2021కి సంబంధించిన వేతన సవరణ ఆలస్యమైనందున 25 శాతం ఇంటీరియమ్ రిలీఫ్(ఐఆర్) ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఆర్‌టిసి యాజమాన్యాన్ని టిఎస్ ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేసింది. అదే విధంగా 50 ఫిట్‌మెంట్‌లో 22.1 శాతం డిఎను కలుపుతూ మాస్టర్ స్కేల్‌లో ఆర్‌టిసి కార్మికులకు వేతన సవరణ చేయాలని యాజమాన్యాన్ని కోరారు. 2017 వేతన సవరణకు సంబంధించిన బకాయిలను రిటైర్‌మెంట్ నాడు సెటిల్‌మెంట్‌లో చెల్లిస్తామని యాజమాన్యం చెప్పడం పట్ల యూనియన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 2017 వేతన సవరణకు సంబంధించిన ఎరియర్స్‌ను 2024 సంవత్సరంలోనే కార్మికులకు అందజేయాలని, ఎరియర్స్‌పై వచ్చే పిఎఫ్‌ను జులై మాసంలోనే పిఎఫ్ ఖాతాలో జమ చేయాలని యూనియన్ డిమాండ్ చేసింది. 2017 వేతన సవరణలో అలవెన్స్‌లు పెంచలేదని, ఆ అలవెన్స్ లను 100 శాతం పెంచి ఆర్‌టిసి కార్మికులకు జులై మాసం జీతంలో ఇవ్వాలని యూనియన్ కోరింది. ఈ మేరకు టిఎస్ ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగింది. కార్మికులకు 2021 ఏప్రిల్ 1న చేయాల్సిన వేతన సవరణ ప్రతిపాదనలను కార్యవర్గ సమావేశంలో చర్చించి యాజమాన్యానికి అందజేశామని యూనియన్ గౌరవాధ్యక్షులు కె.పద్మాకర్, అధ్యక్షులు ఎస్.బాబు, ప్రధాన కార్యదర్శి ఇ.వెంకన తెలిపారు. 2013 కు సంబంధించిన వేతన సవరణ బకాయిలను అన్ని కేటగిరీలకు వెంటనే విడుదల చేయాలని వారు యాజమాన్యాన్ని కోరారు. ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైనా ఇంతవరకు దానిపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోలేకపోవడం అన్యాయమన్నారు. ఈ విషయంపై యాజమాన్యం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ అంశం గురించి ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని వారు ప్రశ్నించారు. కార్మికులపై విపరీతమైన పనిభారాలు పెరిగాయని, 8 గంటల డ్యూటీలు మచ్చుకైనా లేవని, కార్మికులతో యాజమాన్యం 14 నుండి 16 గంటల డ్యూటీలు నిర్భంధంగా చేయిస్తూ కార్మికుల నడ్డి విరగ్గొడుతోందని వారు తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన తరువాత డ్రైవర్ కండక్టర్లపై మహిళల దౌర్జన్యాలతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, అనేక మంది సస్పెండ్ అయి క్రమశిక్షణా చర్యలకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి ఆర్‌టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ప్రత్యక్ష కార్యాచరణ చేట్టాలని రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయిందని వారు తెలిపారు.

## శిథిలావస్థలో ప్రభుత్వ ఆసుపత్రులు

### నూతన భవనాలు నిర్మించాలి

### 'రామంతపూర్ ప్రభుత్వ హోమియోపతి'ఘటనపై విచారణ చేపట్టాలి : ఎఐవైఎఫ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులకు నూతన భవనాలను నిర్మించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ శాఖ తక్షణమే రామంతపూర్ హోమియోపతి ఘటనపైన సమగ్ర విచారణ జరిపించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. రామంతపూర్ ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్ వార్డ్‌లో సీలింగ్ పెచ్చులు ఊడిన ఘటనలో గాయపడిన వైద్య విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపింది. ఎఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో రామంతపూర్ లోని ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రిని ఎఐవైఎఫ్ బృందం శుక్రవారం పరిశీలించింది. ఈ ఘటనలో మొదటి సంవత్సర వైద్య విద్యార్థిని స్నేహిత తలకు బలమైన గాయమై, తీవ్ర రక్తస్రావంతో 8 కుట్లు పడ్డాయని, హెడ్ నర్స్ సునీతకు స్వల్ప గాయాలయ్యాయని, వీరిని ఆస్పత్రికి తీసుకెళ్లడంలో కళాశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపర్చాల్సిన బాధ్యత పాలకులపైనే ఉన్నదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రస్తుతం మృత్యుకూపాలు గా మారాయని, రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రభుత్వ ఆసుపత్రులు శిథిలావస్థకు చేరాయని, మౌలిక సదుపాయాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశా రు. రామంతపూర్ హోమియోపతి ఆసుపత్రికి మరమ్మతులు, ఇతర సదుపాయాల కోసం ఇటీవల రూ.10లక్షల గ్రాంట్ విడుదలైందని సూపరింటెండెంట్ లక్ష్మీదేవి తమకు చెప్పినట్టు వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్చేంద్ర తెలిపారు. ఈ నిధులను సక్రమంగా వాడనందుకే ఈ ఘటన జరిగిందని ఆరోపించారు. నాణ్యత పాటించకుండా తూతూమంత్రంగా పనులు చేసి, కేవలం రంగుల తో ఆసుపత్రి భవనాన్ని ముస్తాబు చేశారని ఆరోపించారు. తక్షణమే ఈవార్డ్‌లో ఉన్న పేషంట్‌లను ఇతర వార్డులకు మార్చాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, శేఖర్, మాజీద్, అనిల్ కుమార్, మహేష్, గిరిబాబు పాల్గొన్నారు.

## రేపు ప్రధానిగా మోదీ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం దేశానికి సేవలందించిందని వెల్లడించారు. ప్రపంచ దేశాల నేతలు మోదీని ప్రశంసిస్తున్నారని, దేశానికి దశదిశ నిర్దేశించడంలో మోదీ సఫలమయ్యారన్నారు.

**ప్రతి నిర్ణయంలో ఏకాభిప్రాయం సాధించడమే లక్ష్యం**

ఎన్‌డిఎ 3.0ప్రభుత్వంలో తీసుకునే అన్ని నిర్ణయాల్లో ఏకాభిప్రాయం ఉండేలా కృషి చేస్తానని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. 'నేషన్ ఫస్ట్' అనే సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న ఆర్గానిక్ కూటమి ఎన్‌డిఎ అని అభివర్ణించారు. రాబోయే పదేళ్ల ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో సుపరిపాలన,అభివృద్ధి నాణ్యమైన జీవితం అనే అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తామని తెలిపారు. అలాగే పౌరులజీవితాల్లో జోక్యా న్ని తక్కువ చేస్తామని చెప్పారు. ఎన్‌డిఎ పార్లమెంటరీ పార్టీ సమావేశం అనంతరం మోదీ మాట్లాడు తూ మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేశారు. 'గత 30 ఏళ్లలో ఈ కూటమి దేశాన్ని మూడు సార్లు ఐదేళ్లు పాలించింది. మరోసారి ఐదేళ్ల పాలనకు ప్రజలకు అవకాశమిచ్చారు. దేశం కోసం నిబద్ధత కలిగిన బృందం ఇది. ఎన్‌డిఎ అంటేనే సుపరిపాలన. పేదల సంక్షేమమే మనందరి ప్రథమ కర్త వ్యం. దేశఅభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించాం. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేసి తీరుతాం. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. అన్ని అంశాల్లో ఏకగ్రీవ నిర్ణయాలే లక్ష్యం' అని మోదీ అన్నారు. ఇక ఎన్‌డిఎ అంటే 'న్యూ ఇండియా, డెవలప్‌డ్ ఇండియా, ఆస్పిరేషనల్ ఇండియా' అని కొత్త అర్థం చెప్పారు.

**దక్షిణాదిలో బలం పెరిగింది..** 'దక్షిణాది ప్రజలు ఎన్‌డిఎను ఆదరించారు. కర్ణాటక, తెలంగాణలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అతి తక్కువ కాలంలోనే అక్కడి ప్రభుత్వాలు ప్రజల విశ్వాసం కోల్పోయాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఆ రాష్ట్రాల్లోని ప్రజలు బిజెపికి అండగా నిలిచారు. తమిళనాడులో సీట్లు గెలవలేకపోయినా ఓట్లు పెరిగాయి. కేరళలోనూ మా కార్యకర్తలు ఎన్నో బలిదానాలు చేశారు. తొలిసారి అక్కడి నుంచి మా ప్రతినిధి సభలో అడుగుపెడుతున్నారు. అరుణాచల్, సిక్కింలో క్లీన్‌స్వీప్ చేశాం. ఎపి ప్రజలు కూటమికి పెద్ద ఎత్తున మద్దతిచ్చారు. చంద్రబాబుతో కలిసి చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్నాం. ఎపిలో ఇంత భారీ విజయం ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టింది'' అని మోదీ కొనియాడారు.

**మరో పదేళ్లయినా కాంగ్రెస్ 100 దాటదు...** 'కాంగ్రెస్ చాలావేగంగా పతనమవుతోంది. పదేళ్ల తర్వాత కూడా ఆ పార్టీ గుణపాఠాలు నేర్చుకోలేదు. ఇప్పటికీ తన శక్తిసామర్థ్యాలను తెలుసుకునే ప్రయత్నం చేయట్లేదు. కాంగ్రెస్ హ యాంలో వారి సొంత ప్రధానినే అవమానించారు. ఆయన నిర్ణయాలను లెక్క చేయలేదు. గత మూడు ఎన్నికల్లో వారికొచ్చిన స్థానాలు.. ఈఎన్నికల్లో మేం సాధించిన సీట్ల కంటే తక్కువే. మరో పదేళ్లయినా ఆపార్టీ 100స్థానాల మార్క్‌ను దాటలేదు' అని మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.

**ప్రధాని మోదీ రేయింబవళ్లు కష్టపడ్డారు: చంద్రబాబు**

ఎన్‌డిఎను అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రధాని మోదీ రేయింబవళ్లు కష్టపడ్డారని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. సరైన సమయంలో సరైన నాయకత్వం భారత్‌కు అందివచ్చిందని చెప్పారు. 'ఎన్నికల ప్రచారం నుంచి చివరి వరకు మోదీ కష్టపడ్డారు. ఎపిలోనూ 3 బహిరంగసభలు, ర్యాలీల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో 90శాతం స్థానాలు గెలిచాం. విజనరీ నాయకుడి నేతృత్వంలో భారత్ అభివృద్ధిలో ముందుంది. దూరదృష్టి కలిగిన మోదీ.. ఆర్థిక వ్యవస్థను పరుగులు తీయించారు. భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధాని కావడంతో దేశం పురోభివృద్ధి సాధించింది. మేకిన్ ఇండియాతో భారత్‌ను ఆయన వృద్ధిపథంలో నడిపారు. ప్రపంచవ్యాప్తంగా దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేశారు. మోదీ నాయకత్వంలో దేశం పేదరిక రహితంగా మారుతుంది. ఆయన నాయకత్వంలో 2047 నాటికి భారత్ నంబర్ వన్‌గా నిలుస్తుంది'' అని చంద్రబాబు అన్నారు.

**ఇక ఎప్పుడూ మోదీ వెంటే: నితీశ్..** జెడియు నేత, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మాట్లాడుతూ మోదీ నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు. ఇకపై తాము ఎల్లప్పుడూ మోదీ వెంటే ఉంటామన్నారు. 'గత పదేళ్లలో మోదీ దేశానికి ఎంతోసేవ చేశారు. బీహార్‌కు ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేస్తారనే నమ్మకం ఉంది. మీతో (మోదీ) కలిసి పనిచేసేందుకు మేమంతా ఇక్కడకు రావడం ఆనందంగా ఉంది'' అని నితీశ్ అన్నారు.

## విద్యార్థులు మృతి

(మొదటి పేజీ తరువాయి)

వెలికి తీశాయి. మిగిలిన ఇద్దరు విద్యార్థులకోసం ముమ్మర గాలింపు కొనసాగుతున్నది. ఈ నలుగురిలో జిషన్, జియా ఇద్దరూ కవలలు. ఐతే స్థానిక మీడియా కథనం ప్రకారం.. ఈ నలుగురు విద్యార్థులూ తమ గాళ్ ఫ్రెండ్స్‌ను కాపాడేందుకు ప్రయత్నం చేశారు, ఆ ప్రయత్నంలో వారు మరణించారు. మరణించిన విద్యార్థులందరూ 18నుంచి20 ఏళ్ళ వయసువారే. జిషన్, జియా ఇద్దరూ మహారాష్ట జలగావ్‌జిల్లా అమల్‌నేర్‌కు చెందిన వారుకాగా, హర్షాల్ దేశల్ జలగావ్ జిల్లాకు చెందిన భాద్‌గాన్‌కు చెందివాడు. జలగావ్ జిల్లాకలెక్టర్ ఆయుశ్ ప్రసాద్ దీనిపై మాట్లాడుతూ విద్యార్థుల మృతదేహాలను భారత్‌కు తీసుకువచ్చేందుకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నామన్నారు. ''వీలైనంత తొందరగా మృతదేహాలను భారత్‌లో బంధువులకు పంపించేందుకు మేం ప్రయత్నం చేస్తున్నాం, సజీవంగా ఉన్న విద్యార్థికి చికిత్స చేస్తున్నాం'' అని మాస్కోలోని భారత దౌత్యకార్యాలయం ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెట్టింది. మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం ప్రకటించింది. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందజేస్తామని దౌత్యకార్యాలయం ప్రకటించింది. కాగా రష్యా విశ్వవిద్యాలయం తీవ్ర సంతాపం తెలియజేసింది. తల్లిదండ్రులకు సంతాప సందేశం పంపించింది. రష్యాలో భారత్‌కు చెందిన విద్యార్థులు సుమారు 25,000 మంది చదువుకుంటున్నారు. వీరిలో ఎక్కువమంది వైద్య విద్య అభ్యసిస్తున్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com